నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం
11 మే
2024
పేజీలు 12
గుంటూరు
పల్నాడు



# అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు

**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** మాచర్ల నియోజకవర్గం లో శుక్రవారం జరిగిన ప్రజా గళం సభలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువకులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు .మధ్యాహ్నం నుంచి ఎండను సైతం లెక్కచేయకుండా యువకులు, బైక్ ర్యాలీ నిర్వహించారు. కొన్ని గంటలపాటు తమ నాయకులు తెలుగుదేశం పార్టీ జాతీయఅధ్యక్షులు చంద్రబాబు నాయుడు, పల్నాడు జిల్లా ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నీ చూసేందుకు వారి సందేశాన్ని వినేందుకు ప్రజలు చాలా ఆసక్తిగా పల్లెల నుండి పట్టణానికి చేరుకున్నారు. కానీ వాతావరణ ప్రతికూల పరిస్థితుల వలన చంద్రబాబు నాయుడు మాచర్ల సభకు హాజరవ్వలేకపోయారు. కానీ ఆయన మాచర్ల రాలేకపోయినా వీడియో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా ప్రజలకు తన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి

మిగతా 2లో..

# రెండు రోజుల్లో ముగియనున్న ప్రచారం..

## ఓట్ల వేటలో ప్రధాన పార్టీలు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సార్వత్రిక సమరం (2024) తుది దశకు చేరుకుంది. ఈనెల 11వ తేదీతో ప్రచారం ముగియనుంది. ప్రజారానికి ఇంకా కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండటంతో అభ్యర్థులు 'సమయం లేదు మిత్రమా' అంటూ శ్రేణులను ఓటర్ల చెంతకు పరుగులు పెట్టిస్తున్నారు. పాంప్లెట్లు, న్యూస్ పేపర్లు,బ్రోచర్లు వంటి ప్రచారాలతో పాటు, సోషల్ మీడియా డిజిటల్ మీడియాని విస్తృతంగా ప్రచారానికి వినియోగిస్తున్నారు. డిజిటల్ స్క్రీన్ లతో వాహనాలు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. ఐ వి ఆర్ ఎఫ్ కాల్స్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. నాయకులు తమవంతు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఆఖరి ఓటును కూడా తమకే వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఉపాధి నిమిత్తం

మిగతా 2లో..

# "సమాజంలో రాజకీయ వ్యవస్థలో మార్పు తీసుకువస్తా!"

**డాక్టర్ టీ .సేవకుమార్**
**గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి**




**గుంటూరు, మేజర్ న్యూస్** తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమాజంలో రాజకీయ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తీసుకువచ్చి మంచి సామాజిక వ్యవస్థ నిర్మాణంకు కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి. సేవ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన తన మద్దతుదారులతో కలిసి గుంటూరు నియోజకవర్గం మొత్తం విస్తృతంగా పర్యటించారు. శివారు ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్న ,నగరం నడిబొడ్డన గల ప్రాంతాలు నేటికీ డ్రైనేజీ వ్యవస్థ లేక, సరైన రోడ్లు లేక అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను గెలిపిస్తే నగరంలోని ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .నీతి బద్ధమైన ప్రజాహిత ,పారదర్శక పాలన అందిస్తానన్నారు .ఓటర్లు వాస్తవాలను గుర్తించి చైతన్యవంతులై విజిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించి మరింత సేవలు అందించే అవకాశం కల్పించాలని డాక్టర్ సేవకుమార్ ప్రజలను కోరారు.

# ల్యాండ్ టైటిల్ జీవో ప్రతుల దగ్ధం..

- **పెమ్మసాని ఆధ్వర్యంలో ప్రతులను దగ్ధం చేసిన టిడిపి నాయకులు.**
- **టిడిపి అధికారంలోకి వచ్చిన వారంలోనే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు : పెమ్మసాని.**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో:** ఒరిజినల్ పత్రాలు ప్రభుత్వం వద్ద పెట్టుకొని ప్రజలకు ధ్రువపత్రాలు ఇస్తారట! ఒరిజినల్ తో పాటు ధ్రువపత్రాలు కూడా ఇవ్వాలి. ప్రజా కంతక, వ్యతిరేక ఈ ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని టిడిపి అధికారంలోకి వచ్చిన వారానికే రద్దు చేస్తాం.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో ప్రతులను పెమ్మసాని, టిడిపిలోని ఇతర నాయకులు కలిసి గుంటూరులోని స్థానిక పార్లమెంటరీ కార్యాలయం వద్ద దగ్ధం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ 'ల్యాండ్ టైటిల్ యాక్ట్ ద్వారా ఒరిజినల్ పట్టాలు యజమానులకు ఇవ్వకపోతే కనీసం బ్యాంకు రుణాలు కూడా మంజూరయ్యే అవకాశం లేదు. అలాంటి ధ్రువపత్రాలతో ప్రజలు తమ ఆస్తులను ఎలా కాపాడుకోగలరు? వైసీపీ ప్రభుత్వానికి, నాయకులకు ఇష్టం లేని వ్యక్తుల ఆస్తులను ఇబ్బందుల్లోకి నెట్టేందుకే ఈ జీ.వోను విడుదల చేశారు. ప్రజా కంతక, వ్యతిరేకమైన ఇలాంటి చట్టాలు మరోసారి ఎవరూ విడుదల చేయకూడదనే ఉద్దేశంతోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను ఈ సందర్భంగా దగ్ధం చేసాం.' అని చెప్పారు. అనంతరం ప్రతిపాడు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఏపీ విభజన తర్వాత హైదరాబాదులో రూ. 1.04 లక్షల కోట్ల ఆస్తులు తెలంగాణలో ఉన్నాయని టిడిపి హయాంలో లెక్కలు తేల్చాయని చెప్పారు. మరి గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆ ఆస్తులను ఎందుకు వదిలేసిందని జగన్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర సచివాలయ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టిన ఈ ప్రభుత్వం ఇప్పుడు ప్రజల ఆస్తులపై కన్నువేసింది. అందులో భాగంగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను విడుదల చేసింది అని విమర్శించారు. మరో రెండు రోజులు మాత్రమే ఈ ప్రభుత్వానికి గడువుంది అని, ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్, టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, తాడిశెట్టి మురళి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసం 130 సార్లు బటన్ నొక్కిన జగన్

**జగన్ కోసం 2 సార్లు బటన్ నొక్కేందుకు సిద్ధమైన జనం**

**పశ్చిమలో వైసీపీ జోరు**

**ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ప్రచార హెూరు**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** మన అభివృద్ధి కోసం.. మన సంక్షేమం కోసం.. 130 సార్లు బటన్ నొక్కిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ రుణం తీర్చుకునేందుకు రెండు సార్లు బటన్ నొక్కేందుకు రాష్ట్ర వ్యాప్తంగా జనం సిద్ధమై పోయారని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. గుంటూరులో ఒక బటన్ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి విడదల రజినికి, రెండో బటన్ పార్లమెంటు అభ్యర్థి కిలారి రోశయ్యకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అప్పుడే వైయస్ జగన్ మరో ఐదేళ్ల పాటు మనందరి కోసం బటన్ నొక్కుతూనే ఉంటారని ఆయన వెల్లడించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎక్కడికక్కడే కనక తప్పెట్లు, మంగళ హారతులు, పూల జల్లులతో మహిళలు ఎదురేగి స్వాగతం పలికారు. వైయస్ జగన్‌ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసేందుకు తామంతా సిద్ధం.. సిద్ధం.. అన్న స్థానికుల నినాదాలతో పశ్చిమ నియోజకవర్గం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా నగరపాలకసంస్థ పరిధిలోని 25వ డివిజన్‌లో కార్పొరేటర్ చంద్రగిరి కరుణకుమారితో కలిసి లేళ్ళ అప్పిరెడ్డి గడప గడపకు తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో అవగాహన పెంచారు. అనంతరం స్థానిక లక్ష్మీనగర్‌లో జరిగిన సభలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, మరికొన్ని రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోతుందన్నారు. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్యో లేక కొన్ని పార్టీల నడుమో జరుగుతున్న ఎన్నికలు కావనీ.. కేవలం ఎంపీలు, ఎమ్మెల్యేలను మాత్రమే ఎన్నుకునేందుకు జరగబోతున్న ఎన్నికలు కూడా కానే కాదనీ.. ఆయన స్పష్టం చేశారు. పేదలకి పెత్తందార్లకు మధ్య జరగనున్న ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మన ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలని తేల్చి చెప్పారు. ఈ ఎన్నికల్లో మీరు వైసీపీకి ఓటు వేస్తే ప్రతి గడపలో ప్రగతి తాండవించడంతో పాటు ఇంటింటా బంగారు భవిష్యత్తు, సంక్షేమ పథకాల కొనసాగింపు జరుగుతుందన్నారు. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నింటికీ ఆయన ముగింపు పలకడం ఖాయమని.. మళ్లీ మోసపోవడం తథ్యమని.. ఇదే చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న సత్యమని.. లేళ్ళ అప్పిరెడ్డి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీకి దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజా సంక్షేమం పట్టదని లేళ్ళ అప్పిరెడ్డి ఆరోపించారు. 2014-2019 మధ్య కాలంలో జన్మభూమి కమిటీల ద్వారా జరిగిన దోపిడీని ప్రజలంతా ప్రత్యక్షంగా గమనించారని తెలిపారు. అదే 2019లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తొలి రోజుల నుంచి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు, సామాజిక స్థితిగతుల్లో సమూల మార్పులు తెచ్చేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ విప్లవాత్మకమైన సంస్కరణలతో ముందుకు సాగిన వైనం అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రధాన అవరోధంగా ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు చిత్తశుద్ధితో నడుం బిగించినట్లు చెప్పారు. అందులో భాగంగా పేద విద్యార్థులు ప్రపంచ స్థాయికి ఎదగాలని, గవర్నమెంట్ స్కూల్స్‌లో చదువుతున్న పిల్లలు గ్లోబల్ స్టేజ్‌కి ఎదగాలని సీఎం వైఎస్ జగన్ బోలెడన్ని సంస్కరణలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అమ్మ ఒడితో ఆర్థిక సాయం అందించినా, నాడు%-%నేడుతో స్కూల్స్ భవనాలు బాగుచేసినా, గోరుముద్దతో ఆకలి తీర్చినా, ఐఎఫ్‌పీ ప్యానళ్లు ఇచ్చినా, స్మార్ట్ టీవీలిచ్చినా, 8వ తరగతి నుంచి ట్యాబ్‌లు ఇచ్చినా అది కేవలం ఒక్క జగనన్నకే చెల్లిందన్నారు. ఇలా ప్రపంచ ప్రమాణాలతో మన రాష్ట్రంలోని బడుగు బలహీనవర్గాల విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటున్న తీరు కళ్లముందే కనిపిస్తోందని ఆయన వివరించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న విడదల రజిని ఎమ్మెల్యేగా చిలకలూరిపేట అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా తన సమర్థతను నిరూపించుకున్నారని లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. గుంటూరు పార్లమెంటు స్థానం నుంచి ఎన్నికల బరిలో దిగిన స్థానికుడైన కిలారి రోశయ్య ఎమ్మెల్యేగా పొన్నూరు సమగ్రాభివృద్ధికి కట్టుబడిన తీరు అందరికీ తెలిసిందేనని చెప్పారు. ఇద్దరూ కూడా ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో పని చేసే వారేనని చెప్పారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని రెండు ఓట్లు వైసీపీ అభ్యర్థులకే వేసి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో మిర్చియార్డు డైరెక్టర్ పి.బాలిరెడ్డి, ఉపేంద్ర, కాశిరెడ్డి, కృష్ణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, బెంజి, చిన్నా, శంకర్‌రెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు, శ్రీను, శేఖర్, అనూరాధ, నాగలక్ష్మి, అరుణ, ఆదర్శనగర్, లక్ష్మీనగర్, సాయినగర్ ప్రాంతాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఏడాది ప్రోత్సాహకాలు

- కొత్త పారిశ్రామిక విధానానికి అనుగుణంగా మేనిఫెస్టో
- జగనన్న తోడు రుణపరిమితి పెంపు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- 120 మంది టీడీపీ నుంచి వైసీపీలో చేరిక



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఎంఎస్ఎంఈలకు ఇప్పటికే రెండు సార్లు ప్రోత్సాహకాలు ఇచ్చామని, ఇకపై ప్రతి ఏడాది ఇచ్చేలా మేనిఫెస్టోలో ఇప్పటికే ప్రకటించామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక శ్యామలానగర్‌లోని రెండో లైనులో ఉన్న మంత్రి విడదల రజిని నివాసానికి శుక్రవారం 120 మందికిపైగా టీడీపీ కార్యకర్తలు చేరుకుని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కాటుమాల అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. నగరంలోని 24, 35, 39 వార్డుల నుంచి టీడీపీ కార్యకర్తలు తరలివచ్చి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కొత్త పారిశ్రామిక విధానానికి శ్రీకారం చుట్టేలా కీలకమైన అంశాలు ప్రస్తత ఎన్నికల ప్రణాళికలో తాము ప్రకటించామని చెప్పారు. మాట ఇస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తప్పకుండా నేరవేరుస్తారని పేర్కొన్నారు. ప్రజలందరి మద్దతు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఉందని చెప్పారు. మరోసారి తాము అద్భుతమైన మేనిఫెస్టోను ఇప్పటికే ప్రకటించామన్నారు. ప్రతి జిల్లాలో పీపీపీ పద్ధతిలో ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధికి అడుగులు వేసేలా నూతన ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. జగనన్న తోడు ద్వారా రుణపరిమితిని రూ.15వేలకు పెంచుతూ మేనిఫెస్టో ప్రకటించామన్నారు. వైఎస్సార్ వాహనమిత్ర, జగనన్న చేదోడు, వైఎస్సార్ మత్స్యకార భరోసా, వైఎస్సార్ లా నేస్తం, వైఎస్సార్ నేతన్న నేస్తం ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేసిన గొప్ప నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. వచ్చే ఐదేళ్లు కూడా ఈ పథకాలన్నీ కొనసాగుతాయని వెల్లడించారు. అందుకే ప్రజలంతా జగనన్న మరోసారి గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అన్ని పార్టీల నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చి చేరుతున్నారని చెప్పారు.

**జగనన్నను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధం**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి తిరిగి సీఎం ను చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే మద్దాలి గిరి తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా ఏకంగా రూ.5లక్షల కోట్ల లబ్ధి చేకూర్చిన నాయకుడు ఈ దేశ చరిత్రలో కేవలం జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరే ఉన్నారని పేర్కొన్నారు. టీడీపీ అర్బన్ విభాగం మాజీ అధ్యక్షుడు మొహిద్దిన్ కుమారుడు ఎస్ ఎం జాన్ ఆలీ, షేక్ షరీఫ్ ఉమర్ భాష, రబ్బాని, చౌకత్, సుభాని, రఫీ మక్బూల్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దు

**కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశం**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13 జరగనున్న పోలింగ్ విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ టీం సభ్యులతో పోలింగ్ విధుల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ & ఆర్ఓ మాట్లాడుతూ, ఈ నెల 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల విధుల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికలు సజావుగా జరగడంలో సెక్టార్ అధికారులది కీలక పాత్ర అని, సెక్టార్ అధికారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, కేటాయించబడిన పిఓలు, ఇతర పోలింగ్ సిబ్బందితో నిరంతరం సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు. ఇప్పటికే సెక్టార్, రూట్ అధికారులకు వైర్ లెస్ సెట్ లు అందించామని, ఎప్పటికప్పుడు అవసరమైన సమాచారం సెట్ ద్వారా తెలియచేస్తామన్నారు. క్షేత్ర స్థాయిలో ఏ సమస్య ఎదురైనా తక్షణం సెట్ ద్వారా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. బిఎల్ఓల ద్వారా ఓటర్ల స్లిప్ లు పంపిణీ జరిగిందని, బిఎల్ఓలతో సమీక్షించి ఎక్కడైనా అందని యెడల వెంటనే పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు మౌలిక వసతులని పరిశీలించాలని, ఏ సమస్య ఉన్నా వెంటనే సంబంధిత ఏఈకి తెలియచేయాలన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 187 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని, అందుకు తగిన సిసి కెమెరాలు ఏర్పాట్లు సంబందిత ఏఈలు భాద్యత తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల విధుల పర్యవేక్షణ, క్షేత్ర స్థాయిలో అధికారుల నుండి అందే ఫిర్యాదులు, సూచనల పర్యవేక్షణకు జిఎంసి ప్రదాన కార్యాలయంలో రిపోర్టింగ్ టీం ని ఏర్పాటు చేశామని తెలిపారు. పోలింగ్ కి అవసరమైన మెటీరియల్ ను ఆదివారం ఉదయం నుండే అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని, సెక్టార్ అధికారులు మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే పిఓలు, ఏపిఓలతో సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో ఏ సమస్య ఎదురైనా పరిష్కారానికి క్విక్ రియాక్షన్ టీం ని జిఎంసి ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్, ఏఆర్ఓలు భీమరాజు, ప్రదీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్లు టి.వెంకట కృష్ణయ్య, వెంకట లక్ష్మి, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈ సుందర్రామిరెడ్డి, సెక్టోరియల్ అధికారి బి.శ్రీధర్ బాబు, డిఈఈలు శ్రీధర్, రాము, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేస్తాం: చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

చేస్తానని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తానని, వరికపూడిసెల ప్రాజెక్టుని పూర్తి చేస్తానని, ముస్లింల రిజర్వేషన్ కు ఎలాంటి భంగం వాటిల్లదని, మాచర్ల నియోజకవర్గ ప్రజలను హింసించిన ఎమ్మెల్యే బ్రదర్స్ కు తగిన బుద్ధి చెప్తామని ఆయన అన్నారు. ప్రజలందరూ టిడిపికి ఓటు వేసి జూలకంటి బ్రహ్మానందరెడ్డిని అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల వలన చంద్రబాబు నాయుడు రాలేకపోయినా ఆయన సందేశాన్ని విని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జయహెూ చంద్రబాబు, జయహెూ బ్రహ్మారెడ్డి నినాదాలతో మాచర్ల పట్టణం హెూరెత్తింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో ముగియనున్న ప్రచారం..

మొదటిపేజి తరువాయి

వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఇప్పటికే సేకరించిన నాయకులు వారిని రప్పించి ఓటు బలాన్ని పెంచుకోవాలని భావిస్తున్నారు. ఇప్పటికే గ్రామానికి ఇద్దరు చొప్పున బాధ్యులను నియమించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పడిన ఓట్ల ఆధారంగా, ఆయా ప్రాంతాలపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఓటర్లు ఎక్కడుంటే అక్కడికే వెళ్లి ఒక్కో ఓటరుకు ప్రత్యేకంగా సమయమిచ్చి తమవైపు తిప్పుకునే విధంగా చేయాలని గ్రామస్థాయి నేతలను ఆదేశిస్తున్నారు.

## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమాకు మద్దతుగా మాదిగ మహాసేన ప్రచారం



**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఈరోజు మాదిగ మహాసేన అధ్యక్షులు మల్లవరపు రవిరాజా శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని రాజీవ్ గాంధీ నగర్ ,శారద కాలనీలో,మాదిగల తో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది స్థానిక మాదిగ మహాసేన కు సంఘీభావం తెలియపరిచారు మాదిగలంతా వైఎస్ఆర్ సీపీకే ఓటు వేయాలని కరపత్రాలను పంచి జగన్మోహన్ రెడ్డి మాదిగ లకు అందించిన సంక్షేమ పథకాలను దీంట్లో ముదిరించడం జరిగింది అని ప్రతి మాదిగ పల్లెలో జగన్మోహన్ రెడ్డి మాదిగలకు చేసిన పథకాలు వివరించి ప్రతి గడప గడపకు తిరిగి ప్రతి మాదిగ కుటుంబానికి కరపత్రం పంచి మరలా జగన్ మోహన్ రెడ్డి గారిని సీఎం గా గెలిపించుకోవాలని మాదిగ ప్రజలకు తెలియ పరిచటం జరిగింది ఈ కార్యక్రమంలో ,గుంటూరు నగర అధ్యక్షులు దాసరి పల్లె విక్టర్ మాదిగ ,గుంటూరు జిల్లా మాదిగ మహాసేన యువజన అధ్యక్షులు నూనె వెంకట్ మాదిగ ,మాదిగ మహాసేన నాయకులు బుల్లి బాబు,వినోద్, దాసు,జాన్, కిషోర్ వసంత్,శిరీష,సతీష్,శివ ప్రసాద్,మహేష్,సైదా తదితరులు పాల్గొన్నారు

## ఓటేసేందుకు బయల్దేరిన నగరవాసులు

### బస్సులు, రైళ్లు కిటకిట







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు జిల్లాతో పాటు రాష్ట్రంలో ఈనెల 13న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో నివసించే ఏపీ వాసులంతా తమ స్వగ్రామాలకు తరలివెళ్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.. ఒక్క ఓటుతో తలరాతలు మారుతుంటాయి. అంతటి విలువైన ఓటును నిర్లక్ష్యం చేయవద్దంటున్నారు హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ఓటర్లు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓట్ల పండుగకు వెళ్తుండటంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. అయినా.. రాష్ట్ర భవిష్యత్ కోసం ఎలాగైనా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని స్పష్టం చేస్తున్నారు. నిజాయతీ, విలువలు ఉన్న నాయకులకే పట్టం కడతామని చెబుతున్నారు. స్వగ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు. మరి కొందరు సొంత వాహనాల్లో వెళుతున్నారు. దీంతో నగరమంతా దాదాపుగా ఖాళీ అవుతోంది. పది రోజుల నుంచే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లే వారితో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగ్‌రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది.

**టీఎస్ ఆర్టీసీ రెండు వేల ప్రత్యేక బస్సులు..**

**ఓటేసేందుకు బయల్దేరిన నగరవాసులు.. బస్సులు, రైళ్లు కిటకిట**

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ సుమారు 2 వేల ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో నడిచే 450 బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. ప్రయాణికుల రద్దీ మేరకు టీఎస్‌ఆర్టీసీ బస్సులు నడపనుంది.

## ఫేక్ వీడియోల వైసిపి: అడ్వకేట్ల సమావేశంలో పెమ్మసాని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరుకు పార్లమెంట్ అభ్యర్థిగా వస్తున్నానని తెలిసి, ఆరు నెలల ముందే నన్ను కొందరు వైసీపీ నాయకులు ఇబ్బంది పెట్టడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. చట్టపరంగా లూప్ హోల్స్ దొరుకుతాయని తీవ్రంగా వెతికారు. చివరకు ఏమీ చేయలేక ఫేక్ వాయిస్ రికార్డులు, వీడియోలు పెట్టి కొందరు ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని సీనియర్ అడ్వకేట్లను పెమ్మసాని, గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గం టిడిపి అభ్యర్థులు నసీర్ అహ్మద్ పిడుగురాళ్ల మాధవి స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అడ్వకేట్లను ఉద్దేశించి పెమ్మసాని మాట్లాడుతూ 'గడిచిన ఐదేళ్లుగా ఈ ప్రభుత్వం ఒక అరాచక పాలన చేస్తుంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే చట్టాన్ని తీసుకొచ్చినప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ జరిగి ఆమోదం పొందాకే జీవో విడుదల చేయాలి. అలా జరగకపోవడంతో ప్రజలపై పిడుగు పాటులా ఈ యాక్ట్ మారబోతోంది. న్యాయ విభాగంపై నాకు కూడా ఒక అవగాహన ఉంది. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ఈ విధానాలు సరైనవి కాదు. వైసిపి ప్రభుత్వం అమలుపరస్తోన్న ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ టిడిపి ప్రభుత్వం రాగానే రద్దు చేస్తాం. న్యాయం, ధర్మం వైపు తప్ప నేను ఏ ప్రలోభాల వైపు మొగ్గుచూపే అవకాశం లేదు. వైద్య వృత్తిపై అవగాహన లేని రజినీని హెల్త్ మినిస్టర్ గా చేశారు. ఆమెకు ఒక వైద్య వృత్తిపై, వ్యాధులపై కనీసం అవగాహన లేదు. నేడు గుంటూరులో వైద్య విద్యార్థులకు, అడ్వకేట్లకు సంబంధిత కాలేజీలు, కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే తగిన చర్యలు తీసుకుంటుంది.' అని అన్నారు.

## ఎన్నికల విధుల్లో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

### పోలీసులను ఆదేశించిన దీపక్ మిశ్రా

### స్వేచ్ఛ యుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా , సజావుగా జరిగేలా పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా, అడిషనల్ డిజిపి ఎస్.బాగ్చీ , జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్టి త్రిపాఠి , జిల్లా ఎస్పీ తుషార దూడి , గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ పోలీస్ అబ్జర్వర్ సత్యార్థ అనిరుద్ధ పంకజ్ , గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మృణాల్ కుమార్ దాస్ తో కలసి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక పోలీసు పరిశీలకులకు వివరిస్తూ జిల్లాలో ఉన్న ఒక పార్లమెంట్ నియోజకవర్గం , ఏడు శాసన సభ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో 17,91,543 మంది ఓటర్లు ఉన్నారని , 1915 పోలింగ్ బూత్ లు వున్నాయన్నారు. వీటిలో 372 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని , 69 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వివిధ ప్రక్రియలను పర్యవేక్షించడానికి 17 బృందాలను ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ , స్ట్రాంగ్ రూములు , కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటును సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు, సీవిజిల్ ఫిర్యాదులు తదితర అంశాలను వివరించారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా బందోబస్తు ప్రణాళికలను వివరించారు. అనివార్య సంఘటనలను తక్షణమే అదుపు చేయడానికి నియమించిన బృందాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం , పోలీసు శాఖ చేపట్టిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. భావి భారత భవిష్యత్తును నిర్దేశించే సార్వత్రిక ఎన్నికలలో పక్షపాతం లేకుండా ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బాధ్యతగా విధులు నిర్వహించడం దేశానికి చేసే మంచి పని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల ఆవరణలోకి లోపలకు , వెలుపలకు వెళ్ళే మార్గాల వద్ద కెమెరాలతో పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలన్నారు. బైండోవర్ చేసిన వ్యక్తులను ఉదయాన్నే ఓటు వేయించి పోలీస్ స్టేషన్ లో పోలింగ్ ముగిసే వరకు అదుపులో వుంచుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తరువాతే అనుమతించాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకున్న వారు వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలని , గుమికూడి వుండకూడదన్నారు. పోలింగ్ పూర్తి అయిన తరువాత ఈవియం లను స్ట్రాంగ్ రూములకు తరలించే కాన్వాయ్ పూర్తిగా రికార్డు అయ్యేలా పైలెట్ వాహనంపై కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. చివరి పోలింగ్ కేంద్రంలోని ఈవియం లను వాహనాల్లోకి ఎక్కించిన తరువాత ఎక్కడా ఆపకుండా స్ట్రాంగ్ రూమ్ కు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు పాల్పడే వారు, దౌర్జన్యాలు చేసే అసాంఘిక వ్యక్తులపై కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సంఘటనలను జిల్లా స్థాయి అధికారులతో పాటు, ఎన్నికల పరిశీలకులు , రాష్ట్ర ప్రత్యేక పరిశీలకులు నిరంతరం నిఘా పెట్టి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా, పక్షపాతంగా వ్యవహరించే అధికారులపై తీవ్ర చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ ) పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ట్రైనీ ఎస్పీ మనోజ్ హెగ్డే , ఈస్ట్ అడిషనల్ ఎస్పీ ఎస్.ఎన్.విశ్వనాథ్ , అడిషనల్ ఎస్పీ లు ఎ.శ్రీనివాస రావు (క్రైమ్), జి.రమణ మూర్తి (అడ్మిన్) , కె.శ్రీనివాస రావు (లా అండ్ ఆర్డర్) ఎస్డిపిఓ లు, డిఎస్పీ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే యువత ఓటే ఆయుధం



### పలువురు దేశం నేతలు పిలుపు

**గుంటూరు, మేజర్ న్యూస్:** "రాష్ట్ర భవిష్యత్ కోసం యువత విద్యార్థులతో పాటు రాష్ట్ర ప్రజల జీవితాలు బాగుపడాలంటే మన ఓటుతో నే బాబును మళ్ళీ రప్పిద్దామని పారిశ్రామిక వేత్త గల్లా రామచంద్ర రావు,రాష్ట్ర టిడిపి పరిశీలకులు సింహాద్రి కనకాచారి,గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లాలో ఎన్డిఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ "బాబు ను మళ్ళీ రప్పిందాం" పేరుతో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో యువత విద్యార్థులతో అరండల్ పేటలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిధులుగా పారిశ్రామిక వేత్త గల్లా రామచంద్ర రావు,రాష్ట్ర టిడిపి పరిశీలకులు సింహాద్రి కనకాచారి ,జనసేన పార్టీ అధికార ప్రతినిది ఆళ్ల హరి పాల్గొని రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు గారి యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిల్డర్లు పెరవలి వంశి,వడ్లమూడి వెంకట్రావు,పెద్ది విక్రమ్, తెలుగుయువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ రషీద్,మన్నెం శ్రీనివాస్ ,గుంటూరు పశ్చిమ తెలుగుయువత ఉపాధ్యక్షులు గుంజి శ్రీనివాస్,పప్పుల రాంబాబు,శేషాద్రి సాంబశివరావు,సన్నపు ఆదిత్య,బుల్లా కుమార్ బాబు,శొంఠినేని అనిల్, వెంకటేశ్వరావు,అభినయ్,నాగేశ్వరావు తథితరులు పాల్గున్నారు.

## ఎన్డీఏ కూటమిని గెలిపించండి



**తాడికొండ మేజర్ న్యూస్ :** ఎన్డిఏ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తాడికొండ నియోజకవర్గం అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమారుకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య మరియు తాడికొండ మండల బిజెపి పార్టీ నాయకులు పొన్నెకల్లు గ్రామ బీసీ కాలనీలో ప్రచారం నిర్వహిస్తూ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య మాట్లాడుతూ డిబిటి గురించి జగన్ రెడ్డి చెప్పేవన్నీ కాకి లెక్కలే వాస్తవముగా బడ్జెట్ పత్రాల్లో సంక్షేమ ఖాతా కింద ఖర్చులు గత ప్రభుత్వంలో 19 శాతంకు పైగా ఖర్చు చేయగా ఇప్పటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఖర్చు చేసింది 15.80% మాత్రమే గత ఐదేళ్లుగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లక్ష కోట్లపైగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సబ్ ప్లాను నిధులు ఖర్చు చేయకుండా వాటిని నవరత్నాలతో కలిపి చూపటం ఆయా వర్గాల వారికి ద్రోహం చేయటమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొత్తవి ఏమి కాదు కొత్త సీసాలో పాత సారా బోసినట్టుగా ఉన్నది ఫీజు రియంబర్స్మెంట్ పేరు మార్చి జగనన్న విద్య దీవెన గా పేరు పెట్టాడు ఎం టి ఎఫ్ ఆర్ టీ ఎఫ్ రద్దుచేసి అమ్మ ఒడి పేరు పెట్టాడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి అంటే రేపు జరగబోయే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించి అమరావతి రాజధాని అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమును కాపాడుకుందాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో షేక్ బిలాల్, ఆరుద్ర గోపి, గుంటుపల్లి కృష్ణ, సరిపూడి సాంబశివరావు, నాంచారయ్య, బత్తుల హనుమంతురావు యాదవ్ పాల్గొన్నారు.

## ల్యాండ్ యాక్ట్ జీవోలను రద్దు చేయాలి

**గుంటూరు పశ్చిమ ఎన్డీఏ అభ్యర్థి గళ్ళా మాధవి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైసీపీ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేయాలంటూ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ప్రజల మధ్య ల్యాండ్ యాక్ట్ కాగితాలు తగులబెట్టి నిరసన వ్యక్తం చేసిన గళ్ళ మాధవి. శుక్రవారం గుంటూరు 24,31,25,44వ డివిజన్ లలో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత ల్యాండ్ యాక్ట్ ను రద్దు చేయాలని కోరుతూ..ల్యాండ్ యాక్ట్ జీవోలను తగలబెట్టారు. ఈ సందర్భముగా గల్లా మాధవి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చింది మొదలు ప్రజా కంతక పాలన మొదలెట్టింది. ల్యాండ్ యాక్ట్ పేరుతో చివరకు ప్రజల ఆస్తులను సైతం కబ్జా చేయాలని వైసీపీ నేతల పన్నాగం అంటూ విరుచుకు పడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన యాక్ట్ ను తారుమారు చేసి మసిపూసి మారేడుకాయ చేయాలని చూస్తున్నారు. ప్రజల దృష్టి మొత్తం వైసీపీ ని రాష్ట్రం నుంచి తరికొట్టేవరకు ఊరుకొనేలా లేరు. జగన్ మోహన్ రెడ్డికి ఇదే చివరి ఎన్నికలు, ప్రజలు ఓట్ల రూపంలో వైసీపీని వీర బాదుడు బాదటానికి సిద్ధమైపోయారు. టీడీపీ జనసేన బీజేపీ కూటమి విజయందేశ చరిత్రలో మరోకలికితురాయికి గా నిలిచిపోవడంఖాయం. పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కడికి ఎన్నికల ప్రచారానికివెళ్లినా జనజాతర సృష్టిస్తున్నారు. చంద్రన్న సహకారం.పవనన్న పిలుపు. పశ్చిమ నియోజకవర్గం గెలుపు తథ్యం అంటూ సవాల్ విసిరారు.

## తెదేపాలో పలువురి చేరిక



**గుంటూరు, మేజర్ న్యూస్ :** .గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 19వ డివిజన్ లో వైసీపీ వీడి టీడీపీ లోకి చేరిన కుటుంబాలని కండువాలు కప్పి తెలుగు దేశం పార్టీ లోకి ఆహ్వానించిన కూటమి అభ్యర్థి గళ్ళ మాధవి , టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహనకృష్ణ తదితరులు..

# ఓటమి భయంతోనే దాడులు



- రాష్ట్రంలో మహిళలు, బీసీలంతా జగనన్న వైపే
- అక్కసుతో దాడులు చేయిస్తున్న చంద్రబాబు
- ఆర్.కృష్ణయ్యపై దాడి
- అంటే బీసీలందరిపై చేసిన దాడి
- ఎన్నికల్లో బాబుకు మహిళలు, బీసీలు గుణపాఠం చెబుతారు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో బీసీలు, మహిళలు అధికశాతం సీఎం వైఎస్ జగన్ వైపే ఉన్నారని, ఆ విషయం గ్రహించే అక్కసుతో చంద్రబాబు తన మనుషులతో మహిళలు, బీసీలపై దాడులు చేయిస్తున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు 25వ డివిజన్‌లో మంత్రి రజిని శుక్రవారం మనతో మన రజినమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొన్న సాక్షాత్తూ హోం మంత్రి తానేటి వనితపైనా, మాచర్లలో పీఆర్కే సతీమణిపైనా దాడులు చేశారని, నిన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యపై దాడులు చేయించారని మండిపడ్డారు. హోంమంత్రి, అందునా మహిళపై దాడి చేయడమంటే రాష్ట్రంలో మహిళాలోకంపై చేసిన దాడిగా భావించాల్సి వస్తుందని, ఆర్.కృష్ణయ్యపై దాడి చేయడమంటే యావత్ బీసీలపై దాడులు చేసినట్టేనని పేర్కొన్నారు. ఎన్నికల్లో మహిళలు, బీసీలు చంద్రబాబుకు గుణపాఠం చెప్పి తీరుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మళ్లీ జగన్ సీఎం కావడం ఖాయం: లేళ్ల అప్పిరెడ్డి**

శాసనమండలి విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో సీఎం జగన్ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఏ గ్రామానికి వెళ్లిన కళ్లకు కట్టినట్టు కనపడుతోందన్నారు. అభివృద్ధితో పాటు పేదలందరికీ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజలు తమకు మేలు చేసిన జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ ప్రజలకు అన్నీ తెలుసని, ఎవరికి ఓటు వేస్తే మేలు జరుగుతుందో అవగాహన ఉందని చెప్పారు. మంచి చేసే జగన్ మోహన్‌రెడ్డినే మరోసారి గెలిపించి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

**వెస్ట్‌లో విడదల రజిని గెలుపు తథ్యం**

వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మద్దాళి గిరి మాట్లాడుతూ గుంటూరు వెస్ట్‌లో ప్రతి డివిజన్‌లోనూ వైఎస్సార్ సీపీకి ప్రజాదరణ వెల్లువెత్తుతోందని, భారీ మెజార్టీతో విడదల రజిని గెలుపు ఖాయమని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమని అన్నారు. తొలుత ఉదయం మంత్రి రజిని 25వ డివిజన్ పరిధిలోని సుబ్బారెడ్డి నగర్, ఆదర్శనగర్, సాయినగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రగిరి కరుణ, మహేశ్వరరెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు. సాయంత్రం 32వ డివిజన్ పరిధిలో బ్రాడీపేట 2వలైను నుంచి 14వ క్రాస్‌రోడ్డు వరకు, అక్కడ నుంచి బ్రాడీపేట 4వ లైను మీదుగా శంకర్ విలాస్ వరకు పర్యటించారు. కార్యక్రమంలో 32వ డివిజన్ కార్పొరేటర్ ఆచారి, డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు బీసీలంతా సిద్ధం..!



- జగన్ అసమర్థత వలన ఎక్కువగా నష్టపోయింది బీసీలే..!
- సీఎం జగన్ తాత రాజారెడ్డి హయాం నుంచి బీసీలపై హత్యలు
- అయిదేళ్లలో 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు
- 300 మందిని హత్య
- రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు

**మంగళగిరి టౌన్,మేజర్ న్యూస్**

ఈ నెల 13 తేదీన జరిగే ఎన్నికలలో వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీలంతా సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 26 బీసీ సామాజికవర్గాల వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లు హేమ సుందరరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మల్లెల ఈశ్వరరావు వడ్డెర, బీజేపీ రాష్ట్ర గీత కన్వీనర్ అనుమోలు ఏడుకొండలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు అంతా టీడీపీ కూటమికే మద్దతు ఇస్తున్నారని, 13వ తేదీన జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఓట్లు వేసి అత్యధిక మేజార్టీతో గెలిపించుకుంటామన్నారు. జగన్ అసమర్ధపాలనలో రాష్ట్రంలో బీసీలు ఎక్కువగా నష్టపోయారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం రూ.75 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి బీసీలకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లను 34 నుంచి 24 శాతానికి తగ్గించి 16,800 మంది బీసీలను పదవులకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు గత చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన 34 రకాల పథకాలను సీఎం జగన్ అధికారంలోకి వస్తూ వస్తూనే అటకెక్కించారని మండిపడ్డారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో బీసీలపై హత్యలు, దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య యాదవ్ లాంటి ఎంతో మంది బీసీలు హత్యకు గురైనా సీఎం జగన్ నోరువిప్పలేదు. టీడీపీ అధికారంలోని రాగానే ఎన్డీఏ కూటమి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ బీసీలకు బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందన్నారు.

**రాష్ట్రంలో బీసీలద్రోహిగా ముఖ్యమంత్రి జగన్..!**

రాష్ట్రంలో బీసీలద్రోహిగా ముఖ్యమంత్రి జగన్ గుర్తిండిపోతారని పేర్కొన్నారు. బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లకు కుర్చీ కూడా లేకుండా బీసీలను అవమాన పరిచారన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో బీసీల్లో పేదల భూములను 8 వేల ఎకరాల మేరకు తీసుకుని వారిని రోడ్డున పడేశారని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు మెరుగైన విద్యను అందించే బెస్ట్ అవైలబుల్ స్కూల్, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య లాంటి పథకాలు వారికి అందకుండా చేశారన్నారు. నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టు పనుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఇస్తామన్న జగన్ ఆ హామీని ఎప్పుడో అటకెక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్ తాత రాజారెడ్డి హయాం నుంచి బీసీలపై హత్యలు, దాడులు జరుగుతూనే ఉన్నాయని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో దాదాపు 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారు. 300 మందిని హత్య చేశారన్నారు. ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను తీసుకొచ్చారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడేందుకు బీసీలు అంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బట్రాజు సాధికార సమితి కన్వీనర్ ప్రసన్నాంజనేయ రాజు, గుంటూరు ఎంబీసీ సాధికార కన్వీనర్లు గుమ్మబాలు, పి కోటయ్య, సౌత్ ఇండియా కాపు వెల్ఫేర్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి గోవాడ దుర్గారావు, సౌత్ ఇండియా కాపు వెల్ఫేర్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు విన్నకోట శీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు వాకా మాధవరావు, కాపు సంక్షేమ సేనా బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు గాదే లక్ష్మణరావు, కాపు నాడు జిల్లా కార్యదర్శి చలమలశెట్టి ప్రదీప్, తాడికొండ వెంకటేష్, గంజి అంకమ్మరావు, వేముల శివ, జయలక్ష్మి, కందునూరి ప్రసాద్, కంచి వెంకటేశ్వరరావు, వింజమూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అణచివేత, డబ్బే జగన్ రాజకీయం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- ఉద్యోగస్తులను జగన్ బిచ్చగాళ్లుగా చేశారు
- ఇకనైనా ప్రజలు చైతన్యవంతం కావాలి
- ప్రత్తిపాడు మండలం పర్యటనలో డాక్టర్ పెమ్మసాని

'అధికారంలోకి వచ్చింది మొదలు అణచివేత, డబ్బు ఈ రెండిటి ఆధారంగానే జగన్ తన రాజకీయాన్ని నడుపుతున్నారు. ఉద్యోగస్తులకు జీతాలు కూడా ఇవ్వకుండా బిచ్చగాళ్లుగా మారుస్తున్నారు. ఒకటో తేదీన జీతాలు వస్తే చాలు అన్నట్లు ఉద్యోగస్తులు ఇబ్బందులు పడుతున్నారు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఎన్నికల పర్యటనలో భాగంగా ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులుతో కలిసి పెమ్మసాని ప్రత్తిపాడు మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా యనమదల, ఈదుల పాలెం, చినకొండ్రుపాడు, రావిపాటి వారి పాలెం, ప్రత్తిపాడు, పెదగొట్టిపాడు గ్రామాల్లో ఇరువురు నాయకులు తమ పర్యటనను కొనసాగించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాలలో పెమ్మసాని, రామాంజనేయులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ తల్లిదండ్రులు నేర్పించే మంచితనమే పిల్లలు కూడా అలవర్చుకుంటారు. శత్రువైనా సరే ఎదురొచ్చినప్పుడు నవ్వుతూ నమస్కారం చేయడం భారతీయ సంప్రదాయం. ఓట్లు ఎవరికి వేయాలన్నది ఓటర్ల వ్యక్తిగతమైన విషయం. అలా అని కక్ష్య, ఈర్ష్యలతో మెసలడం అనేది ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. దయచేసి నవ్వుతూ ఉండండి, ఆరోగ్యానికి మంచిది. ఒకటో తేదీన జీతాలు కూడా ఇవ్వని ఈ ప్రభుత్వం కారణంగా ప్రభుత్వ ఉద్యోగులు ఐదేళ్లుగా ఇక్కట్లు పాలయ్యారు. ఇటీవల నన్ను కలిసిన కొందరు ఉద్యోగులు ఒకటో తేదీన జీతాలు వచ్చేట్టుగా చూడమని చేసిన అభ్యర్థనను వింటే వాళ్ళ సమస్య ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. పోలీసులను ఒక రాక్షసులుగా, ఇంకొందరు ఉద్యోగులను బానిసలుగా మార్చిన ఏకైక ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వమే. ప్రకృతి సహజ సిద్ధవనరులైన ప్రాంతాల్లో బాక్సైట్, గ్రానైట్, మైనింగ్ అంటూ అక్రమ తవ్వకాలతో వైసీపీ నాయకులు దోచేస్తున్నారు. ఆ అవినీతి సొమ్ముతో ఓట్లను కొనుగోలు చేస్తూ, రాజకీయం చేస్తున్నారు. ఇకనైనా ప్రజలు చైతన్యవంతులు కావాలి. లేకపోతే సమాజం నాశనం అవుతుందని అర్థం చేసుకోవాలి. మరో రెండు రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో టిడిపి 120–130 స్థానాల్లో విజయం సాధించబోతుంది. రోడ్లు అధ్వానంగా ఉన్న పలు గ్రామాల్లో రహదారులు నిర్మింపచేసే బాధ్యత మేము తీసుకుంటాం.' అని మాట్లాడారు.

ం బూర్ల రామాంజనేయులు: ఈ అరాచక పాలనకు మరొక రెండు రోజులే గడువు ఉంది. టిడిపి ప్రభుత్వంలో వేసిన రోడ్లే తప్ప వైసీపీ ఏ ఒక్క రోడ్డు అయినా వేసిందా? మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేసుకోవచ్చు. 50 ఏళ్లకే పెన్షన్ రావాలంటే చంద్రబాబు రావాలి. యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు రావాలి. ఈ పర్యటనలో టిడిపి నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, బీసీ టీడీపీ నాయకులు నిమ్మల శేషయ్య తదితర గ్రామ మండల స్థాయి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# శివకుమార్‌ను గెలిపించండి

**ఓటర్లను అభ్యర్థించిన జై భీమ్ ఫెడరేషన్ సభ్యులు**



**కొల్లిపర, మేజర్ న్యూస్ :** తెనాలి అభివృద్ధి ప్రదాత సిట్టింగ్ ఎమ్మెల్యే,వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ కు జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కటేవరపు దేవనంద్,సభ్యులు మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.అప్పటి నుండి నియోజకవర్గంలోని రూరల్ మండలం,పట్టణం,కొల్లిపర మండలాల గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలసి వారికి అవగాహనా కల్పిస్తూ శివకుమార్ గెలుపు కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూన్నారు.అందులో భాగంగానే మండలంలోని అత్తోట,కుంచారం,దంతలూరు గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపకలు కటేవరపు దేవనంద్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి,నియోజకవర్గ అభివృద్ధి కొనసాగలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,ఎమ్మెల్యేగా శివకుమార్ ఉండాలని అన్నారు.అబద్దాలు చెప్పి అధికారంలోకి రావాలని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎదురుచూస్తున్నారని వారిని నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు,నియోజకవర్గ ప్రజలు లేరని తెలిపారు.నియోజకవర్గంలో పేదలకు 27 వేల నివేశన ఇచ్చిన ఘనత రాష్ట్రంలో శివనన్నకే దక్కుతుందని రానున్న రోజుల్లో ఇలాంటి అభివృద్ధి కొనసాగలంటే తెనాలిలో శివకుమార్ గెలవాలని కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట సబ్యులు చిలక సుమతి,సయ్యద్ ఆషా,కటేవరపు గోవా కుమారి, కొత్తపల్లి రామారావు,నందివెలుగు గ్రామస్థులు ఉన్నారు.

## రూ. 20 లక్షల నగదు పట్టివేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ప్లైయింగ్ స్క్వాడ్‌లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో రూ. 20,00,000/–ల విలువ గల నగదు , రూ.31,200/– ల విలువ గల 43.2 లీటర్ల మద్యం, తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ. 95,500/–ల విలువ గల నగదు, మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రూ.18,000/–ల విలువ గల 21.6 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో మే 10 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.3,85,56,011/–ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

## తల్లితో కలిసి పిఠాపురానికి రామ్ చరణ్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



టాలీవుడ్ ప్రముఖ నటుడు రామ్ చరణ్ శనివారం పిఠాపురం వెళ్లనున్నారు. తన తల్లి సురేఖతో కలిసి పిఠాపురంలోని కుక్కుటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించనున్నారు. తన బాబాయ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆ నియోజకవర్గం నుంచి శాసన సభ్యుడిగా పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చరణ్ అక్కడికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా చరణ్ పవన్‌కు మద్దతు తెలిపారు. తన తండ్రి చిరంజీవి జనసేనానికి సపోర్ట్‌గా ఓ వీడియో విడుదల చేయగా చరణ్ దాన్ని పోస్ట్ చేస్తూ 'మీ భవిష్యత్తు కోసం పాటుపడే నాయకుడు పవన్ కల్యాణ్‌ని గెలిపించండి' అని విజ్ఞప్తి చేశారు. ఆలయంలో పూజలు అనంతరం చరణ్ ఎన్నికల ప్రచారం చేస్తారా? లేదా అనే విషయం ఆసక్తికరంగా మారింది.

# ఈవీఎంల స్ట్రాంగ్ రూములను భద్రంగా ఏర్పాటు చేయాలి





**గుంటూరు, మేజర్ న్యూస్**

సార్వత్రిక ఎన్నికల అనంతరం ఈవిఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు పనులను వేగంగా చేపట్టాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం సార్వత్రిక ఎన్నికల అనంతరం గుంటూరు తూర్పు, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ఈవియంలు భద్రపరచే స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్స్, రిసెప్షన్ సెంటర్లకు సంబంధించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజిలో ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ – ఆర్ఓ మాట్లాడుతూ, ఈ నెల 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఆచార్య నాగార్జున యూనివర్శిటిలో సార్వత్రిక ఎన్నికల అనంతరం గుంటూరు తూర్పు, పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించి ఈవియంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్స్, రిసెప్షన్ సెంటర్లకు సంబంధించి ఏర్పాట్లను ప్రణాళికాబద్దంగా చేపట్టాలన్నారు. అలాగే స్టాట్యూటరీ రూమ్, అబ్జర్వర్ స్క్రూట్ని హాల్ ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు ఏర్పాట్లు ఉండాలని, స్ట్రాంగ్ రూమ్ కి డబుల్ లాక్ ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఏజంట్లు, అధికారులు, సిబ్బంది రావడానికి వేరు వేరుగా మార్గాలు ఉండేలా బ్యారీకేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రిసెప్షన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్ సిసి కెమెరా డిస్ ప్లే పాయింట్ లు ఏర్పాటు చేయాలని, వర్షాలు వచ్చినా ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఈఈ సుందర్రామి రెడ్డి, ఎంహెచ్ఓ మధుసూదన్, డిఈఈ రమేష్ బాబు, ఏసిపి మురళి, ఎస్ఎస్ రాంబాబు, ఏఈ సునీల్ కుమార్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు, సర్వేయర్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ జవహర్‌రెడ్డి వివరణపై స్పందించిన ఈసీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




డీబీటీ పథకాలకు సంబంధించి సీఎస్ జవహర్‌రెడ్డి ఇచ్చిన వివరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. జనవరి, మార్చి మధ్య ఆర్థిక పరిస్థితి బాగున్నా నిధులు అందుబాటులో ఉంచలేదు.. నిధులు జమచేయకుండా దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచడం సరికాదని తెలిపింది. మే నెలలో ఎప్పుడూ డీబీటీ పథకాలకు నిధులు విడుదల చేయలేదని పేర్కొంది. పోలింగ్ తేదీకి ముందు జమ చేయాల్సిన అత్యవసర పరిస్థితి లేదు.. పోలింగ్ ముగిసిన తర్వాత ఎప్పుడైనా నిధులు జమ చేసేందుకు అభ్యంతరం లేదని ఈసీ స్పష్టం చేసింది.

## ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయండి

**సుప్రీంకోర్టు ఆదేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే గుర్తించినందున తవ్వకాలు నిలిపివేశారా? లేదా? అనేది తనిఖీ చేయాలని సూచించింది. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. మీ చర్యలు అన్నీ కాగితాలపైనే ఉన్నాయని.. క్షేత్రస్థాయిలో కనిపించవని న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్రమ తవ్వకాలు వెంటనే ఆపాలని.. అనుమతి ఉన్న చోట కూడా యంత్రాలను ఉపయోగించవద్దని గత నెల 29న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత కూడా తవ్వకాలు జరిగాయంటూ తేదీ, సమయం, ఇసుక రవాణా చేస్తున్న వాహనాల ఫొటోలను ఎన్జీవో నేత నాగేంద్రకుమార్ అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు.

## ఏపీలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న 4,44,216 మంది ఉద్యోగులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



రాష్ట్ర వ్యాప్తంగా 4,44,216 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. మే 4 నుంచి నుంచి 9వ తేదీ వరకు 6 రోజుల పాటు పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగిందన్నారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలో అత్యధికంగా 22,650 పోస్టల్ ఓట్లు నమోదు కాగా... అత్యల్పంగా అమలాపురం పార్లమెంటు పరిధిలో 14,526 ఓట్లు పోలైనట్లు తెలిపారు. పోలైన పోస్టల్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తున్నట్లు చెప్పారు. అనంతపురం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు సహా 14 నియోజకవర్గాల్లో వందశాతం వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు సీఈవో పేర్కొన్నారు. ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా 28 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పల్నాడు సహా సున్నితమైన ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో రెండేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఈవో కార్యాలయంతోపాటు అన్ని జిల్లాల్లోని కంట్రోల్ రూమ్‌ల ద్వారా పోలింగ్ తీరును పర్యవేక్షిస్తామని ముకేశ్‌కుమార్ మీనా స్పష్టం చేశారు.

## ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం




**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం పద్మావతి కళ్యాణవేదిక, అన్నమయ్య కళావేదికపై భరతముని కూచిపూడి నృత్యకళాక్షేత్రం, సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వాహకులు వి. రంగమని, భావన పెద్దప్రోలు నిర్వహణలో అయోధ్య రామ ఉత్సవ్ %-% 2024 సందర్భంగా శుక్రవారం ప్రదర్శించి కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంతాల నుండి విచ్చేసిన పలువురు నాట్యాచార్యులు, వారి శిష్యబృందం పలు కీర్తనలకు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. అనంతరం జరిగిన సభలో ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య, ఆలయ కమిటి సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, డాక్టర్ యం. సుధాకర్ తదితరులు పాల్గొని నాట్యాచార్యులను, విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

# జనసముద్రం మధ్య గర్జించిన మంగళగిరి సిద్ధమా..!

**గుంటూరు జిల్లా మంగళగిరి ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న సీఎం శ్రీ వైయస్. జగన్**





**మంగళగిరి మేజర్ న్యూస్**

దేవుడి దయతో ఈరోజు వాతావరణం కూడా కాస్తా చల్లగా ఉంది. మీ చిక్కటి చిరునవ్వుల మధ్య ఇంతటి ప్రేమానురాగాలు,ఆప్యాయతలు, ఆత్మీయతల మధ్య నా ప్రతి అక్కకూ, ప్రతి చెల్లెమ్మకూ, నా ప్రతి అవ్వకూ, ప్రతి తాతకూ, ప్రతి స్నేహితుడికీ, ప్రతి సోదరుడికీ ముందుగా మీ బిడ్డ.. మీ జగన్ రెండు చేతులు జోడించి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాడని అన్నారు

**మరో రెండు రోజుల్లో మహాసంగ్రామం**

కేవలం మూడు రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోతుంది. ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్న ఎన్నికలు కావు. జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. మళ్లీ ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోవడమే. ఇదే చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. సాధ్యంకాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోకు ఇదే అర్థం. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోమని సవినయంగా మనవి చేస్తున్నాను. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేయడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమే అని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకొండి.

**ఐదేళ్ల మీ బిడ్డ ప్రభుత్వంలో... 2.31లక్షల ఉద్యోగాలు, రూ.2.70 లక్షల కోట్ల డీబీటీ.**

మీ అందరూ ఇప్పుడు నేను చెప్పబోయే కొన్ని మాటలపై ఆలోచన చేయండి. గత 59 నెలల కాలంలో మీ బిడ్డ పాలనలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా, గతంలో ఎప్పుడూ జరగని విధంగా మొట్టమొదటిసారిగా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు వివిధ పథకాలకు మీ బిడ్డ 130 సార్లు బటన్ నొక్కాడు. నా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాలకే, నా అక్కచెల్లెమ్మల చేతికే మీ బిడ్డ బటన్ నొక్కడం నేరుగా వెళ్లిపోవడం, ఎక్కడా లంచాలు లేవు. ఎక్కడా వివక్ష లేదు. నేను అడుగుతున్నాను. గతంలో ఈ మాదిరిగా ఎప్పుడైనా జరిగిందా? మీ బిడ్డ రాకమునుపు ఈ మాదిరిగా బటన్ నొక్కడం, నా అక్కచెల్లెమ్మల ఖాతాల కుటుంబాల్లోకి నేరుగా వెళ్లిపోవడం గతంలో ఎప్పుడైనా జరిగిందా? అన్నది ఆలోచన చేయండి. గతంలో ఎప్పుడూ చూడని విధంగా.. ఈ 59 నెలల పాలనలో ఏకంగా 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాడన్నారు.

**మేనిఫెస్టో అర్థం మారుస్తూ.**

ఇంతకముందు మేనిఫెస్టో అంటూ ఎన్నికలప్పుడు చెప్పేవారు. రంగు,రంగుల కాగితాలతో, రంగు,రంగుల ఆశలకు.. అబద్ధాలకు రెక్కలు కట్టి చెప్పేవారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసేవారు. ఎన్నికలు అయిన తర్వాత వెదికినా మేనిఫెస్టో కనిపించని పరిస్థితి. అలాంటి సంప్రదాయాన్ని మారుస్తూ... మొట్టమొదటిసారిగా ఈ 59 నెలల కాలంలోనే చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా మీ బిడ్డ వచ్చిన తర్వాత ఏకంగా 99శాతం హామీలు మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేసి.. ఆ మేనిఫెస్టోను మీ ఇంటికే పంపించి.. ప్రతి అక్కనూ, చెల్లెమ్మనూ..వాళ్ల చిక్కటి చిరునవ్వు మధ్య అక్కా మీ జగన్ ఇవన్నీ చెప్పాడు.. ఇవి జరిగాయా? లేదా? మీరే టిక్ పెట్టండి అంటూ నేరుగా ఇళ్లకే పంపించి... వాళ్ల ఆశీస్సులు తీసుకుంటున్న సాంప్రదాయం, మొట్టమొదటిసారిగా మేనిఫెస్టోకి విశ్వసనీయత తీసుకొచ్చే కార్యక్రమం ఎప్పుడైనా జరిగిందా ? అంటే మీ బిడ్డ 59 నెలల పాలనలో కాదా? నేను చెప్పే ప్రతి మాట మీరే ఆలోచన చేయండి.

**మచ్చుకు మన ప్రభుత్వంలో కొన్ని పథకాలు.**

ఇప్పుడు నేను గడ,గడా మచ్చుకు న్ని పథకాలు చెబుతాను. అవి గతంలో మీరు ఎప్పుడైనా చూశారా? అని ప్రశ్నించారు. గతంలో ఎవరైనా చేశారా ?అన్నది నేను మిమ్మల్నే ఆలోచన చేయమని కోరుతున్నాను. నాడు నేడుతో బాగుపడ్డ గవర్నమెంటు బడులు, గవర్నమెంటు బడులలో ఇంగ్లిషు మీడయం, 6వ తరగతి నుంచే క్లాస్ రూమ్ లలో ఐఎఫ్‌బీలతో డిజిటల్ బోధన, 8వతరగతికి వచ్చేసరికి ప్రతి పిల్లాడి చేతిలో ట్యాబులు, ఇంగ్లిషు మీడియంతో మొదలుపెడితే 3వ తరగతి నుంచో ప్రభుత్వ బడులలో టోఫెల్ క్లాసులు, సబ్జెక్టు టీచర్లతో పాటు ఏకంగా ఐబీ వరకు ప్రయాణం, గతంలో ఎప్పుడూ జరగని విధంగా పిల్లల చేతుల్లో బైలింగువల్ టెక్ట్స్ బుక్స్ అంటే ఒక పేజీ ఇంగ్లిషు మరో పేజీ తెలుగులో అందుబాటులోకి తెచ్చాం. బడులు తెరిచేసరికే పిల్లలకు విద్యాకానుక, బడులలో పిల్లలకు గోరుముద్ద ,పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ ఆ తల్లులకు చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా ఓ అమ్మఒడి, పూర్తి ఫీజులు కడుతూ ఆ తల్లులకు, పిల్లలకుఅండగా ఉంటూ జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, ఈ రోజు రాష్ట్రంలో ఇంజనీరింగ్, మెడిసిన్, డిగ్రీ చదువుతున్న పిల్లలు ఏకంగా 93 శాతంమంది పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనతో చదవి పెద్దవాళ్లు అవుతున్నా రన్నారు. మొట్టమొదటిసారిగా ఇంటర్నేషనల్ యూనివర్సిటీలను ఆన్ లైన్ సర్టిఫైడ్ కోర్సులతో మన డిగ్రీలతో భాగస్వామ్యం చేయడం, డిగ్రీలలో ఇంటర్న్ షిప్ ను తప్పనిసరి చేయడం. ఈ 59 నెలల కాలంలో చదువులలో మీ బిడ్డ తెచ్చిన విప్లవాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని మీ బిడ్డ అడుగుతున్నాడు. ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి. జరిగాయా అన్నా? జరిగాయా తమ్ముడూ? జరిగాయా చెల్లెమ్మా? ఈ రోజు ఒకటో తరగతి ఇంగ్లిషు మీడియం చదువుతున్న పిల్లవాడు... పదోతరగతికి వచ్చేసరికి, 2035 వచ్చేసరికి ఐబీ సర్టిఫికేట్ తో పదోతరగతి పాస్ అవుతాడు. ఆ తర్వాత నాలుగు సంవత్సరాలకు డిగ్రీ పూర్తి చేస్తాడు.ఆ డిగ్రీ సర్టిఫికేట్‌లో కూడా ఏ హార్వర్డ్ నుంచో, ఎల్ఎస్సీ, స్టాన్‌పర్డ్ నుంచో, ఏంఐటీ నుంచో వాళ్లు సర్టిఫికేట్ ఇచ్చిన కోర్సులతో డిగ్రీ పట్టా తీసుకుంటాడు. 15 సంవత్సరాల తర్వాత పిల్లవాడు పదోతరగతి ఐబీ సర్టిఫికేట్‌తో, డిగ్రీలో హార్వర్డ్, ఎంఐటీ లాంటి యూనివర్సిటీలకు చెందిన కోర్సుల సర్టిఫికేట్‌తో ఆ పిల్లవాడు అనర్ఘళంగా ఇంగ్లిషు మాట్లాడుతూ.. ఉద్యోగం కోసం అప్లికేషన్ పెట్టుకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో మిమ్మల్ని ఆలోచన చేయమని కోరుతున్నాను. పేదల భవిష్యత్ మారాలి, పేదల తలరాతలు మారాలి. అలా మారాలంటే మీ బిడ్డ వేస్తున్న అడుగులు ఎంత ముఖ్యమో.. ఈ అడుగులు వేయడం ఎంత అవసరమో ఆలోచన చేయండన్నారు.

**అక్కచెల్లెమ్మలకు ఆసరాగా.**

గతంలో ఎప్పుడూ జరగని విధంగా, గతంలో చూడని విధంగా నా అక్కచెల్లెమ్మలు వాళ్లు కాళ్ల మీద వాళ్లు నిలబడాలని,నా అక్కచెల్లెమ్మలకు ఏదో ఒక ఆదాయం వాళ్లకు రావాలి...అక్కచెల్లెమ్మల కోసం ఆసరా, సున్నావడ్డీ, చేయూత, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, అక్కచెల్లెమ్మల పేరిటే ఏకంగా 31 లక్షల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ అందులో కడుతున్నవి 22 లక్షల ఇళ్లు.. అక్కచెల్లెమ్మల బాగుకోసం ఇంతగా తపించిన ప్రభుత్వం, ఇన్నిన్ని పథకాలు పెట్టిన ప్రభుత్వం గతంలో ఎప్పుడైనా ఉందా? అక్కా జరిగిందా? చెల్లెమ్మా ఎప్పుడైనా జరిగిందా? పెద్దమ్మా జరిగిందా? అన్నారు. అవ్వాతాతలకు ఇంటికే రూ.3వేలు పెన్షన్, ఇంటివద్దకే పౌరసేవలు, ఇంటివద్దకే రేషన్, ఇంటి వద్దకే పథకాలు... ఇలా నేరుగా ఇంటికే పెన్షన్ రావడం, ఇంటి వద్దకే రేషన్, పథకాలు వంటివి గతంలో ఎప్పుడైనా జరిగిందా ? ఇలా ఎప్పుడైనా జరిగిందా? ఆలోచన చేయండి. ఇవన్నీ 59 నెలల కాలంలో నా అవ్వాతాతల మోహంలో చిరునవ్వులు చూడాలని, నా అక్కచెల్లెమ్మల ఆత్మగౌరవం నిలబడాలని మీ బిడ్డ పాలనలో మాత్రమే జరుగుతున్నాయన్నారు.

**బాబు పాలన అబద్దాలు, మోసాలు.**

అధికారంలోకి వచ్చే దాక చంద్రబాబు పాలన అబద్దాలు, మోసాలు. అధికారం దక్కితే చంద్రబాబు చేసే మాయలు , మోసాలు ఒక్కసారి ఎలా ఉంటాయో ఒక్కసారి ఈ 2014లో ఆయన ఇచ్చిన ఈ పాంప్లెట్ గుర్తుకు తెచ్చుకొమ్మని కోరుతున్నాను. 2014లో ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడు స్వయంగా సంతకం పెట్టి, ఇదే ముగ్గురితో కూటమిగా ఏర్పడి వారి ఫోటోలు పెట్టి.. ఈ పాంప్లెట్‌లో ముఖ్యమైన హామీలు అంటూ మీ ప్రతి ఇంటికీ పంపించాడు.ఈ పాంప్లెట్‌లో హామీలను ప్రజలను నమ్మి చంద్రబాబునాయుడుకి అధికారం ఇచ్చారు. ఆ తర్వాత ఎన్నికలు అయిన తర్వాత ఆయన ముఖ్యమంత్రిగా గెలిచి.. 2014 నుంచి 2109 వరకు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన కాలంలో.. ఈ ముఖ్యమైన హామీలంటూ ఆయన స్వయంగా సంతకాలు పెట్టి మీ ప్రతి ఇంటికీ పంపించి, పాంప్లెట్ లో చెప్పినవి... కనీసం ఒక్కటంటే ఒక్కటైనా అమలు చేశాడా ? నేను చదువుతాను. మీరే చెప్పండి. ఇందులో ఒక్కటైనా అమలు చేశాడా ?అన్నారు.

## మండల ప్రజలందరికీ పోలీస్ వారి విజ్ఞప్తి



ఈపూరు, మేజర్‌న్యూస్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మే 13న జరిగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగటానికి ప్రజలందరూ సహకరించాలని ఎస్ ఐ ఫిరోజ్ ఖాన్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ప్రజలందరూ తమ ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా సంపూర్ణ స్వేచ్ఛ తో వినియోగించుకోవాల్లన్నారు.ఎవరైనా మిమ్మల్ని ఒత్తిడికి గురిచేసిన లేదా ప్రలోభ పెట్టిన మీరు పోలీసు వారిని సంప్రదించాలని ఆయన తెలియజేసారు.ఇప్పటికే మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లో సుమారు వందకు పైగా సి సి కెమెరాలను ఏర్పాటు చేయడమైనదన్నారు.కావున ప్రజలు కానీ,పార్టీ కార్యకర్తలు కానీ,పార్టీ నాయకులు కానీ పోలింగ్ స్టేషన్ దగ్గర అన్ని నియమ నిబంధనలు పాటించి ఎటువంటి అల్లర్లు సృష్టించకుండా ప్రవర్తించుకోవలెనన్నారు.ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు సుమారు 110 మంది బిఎస్ఎఫ్ సాయుధ బలగాలు,పోలీస్ బలగాలు నుఈపూరు మండలం నకు కేటాయించడమైనదని తెలియజేసారు.పోలింగ్ స్టేషన్,పోలింగ్ బూత్ లకు 100 మీటర్స్ దగ్గరగా ఉన్న ఇళ్ళు,స్థలాలు,కొష్టాలు కలిగినవారు పోలింగ్ రోజు బయటవారిని కానీ,బంధువులు అని చెప్పి కానీ,ఏ ఇతర కారణం తోటి అయినా వారికి ఆశ్రయం ఇచ్చినట్లయితే,మీ పై చట్టపరమైన చర్యలు తీసువటం జరుగుతుందన్నారు.కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అహలాధాకరమైన వాతావరణం లో పోలింగ్ సజావుగా సాగేందుకు సహకరించవలసిందిగా కోరుచున్నాను అన్నారు.

## సైకో పాలనకు స్వస్తి పలుకుదాం

- **భాష్యం ప్రవీణ్ పెదకూరపాడు పంచాయతీ నుంచి వదు కుటుంబాలు విసిపిని వేడి టీడీపీలో చేరడం తోషదాయకం**
- **అందరం కలిసి కట్టుగా పనిచేసే పార్టీకి విజయం చేకూరుద్దాం**
- **టీడీపీ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్**



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో సైకో పాలనకు స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైందని టిడిపి ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు శుక్రవారం అమరావతి మండలం పదో వార్డుకు నెంబర్ జయంపు కుమారి గణపతి ఎస్టీ సంఘ అధ్యక్షులు వేటగిరి శివయ్య నాగరాజ్ ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన 100 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు వీరికి టిడిపి ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి సమసిత స్థానం కల్పిస్తామని తెలిపారు అంతరం కలిసికట్టుగా పనిచేసే పార్టీకి విజయాన్ని చేకూరుద్దామని తెలిపారు కూటమి మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేవరకు నెలకు 3000 నిరుద్యోగ భృతి 20 లక్షల పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు మహిళలకు పెద్దపీట వేసి ఎలా ఎన్నో సంక్షేమ పథకాలు మ్యానిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు ఎన్డీఏ కోటముతోనే సాధ్యమని చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని ప్రస్తుతం రాష్ట్రానికి ఆయన నాయకత్వం మరింత అవసరమని ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తించి కోటమే పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కార్యక్రమంలో బిజెపి నాయకులు మేకల హనుమంతరావు టిడిపి జంచన నాయకులు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ టీడీపీ





- **జెడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్**
- **14 కుటుంబాలు టీడీపీ కండువా కప్పుకున్న ముస్లిమ్స్**
- **పార్టీలో ఆహ్వానించిన జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్**

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

చంద్రబాబు నాయుడు ప్రశ్నిస్తే సమాధానం చెబుతాడు సమస్యకు పరిష్కారం చూపిస్తాడు తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ బీసీలకు ఏ సమస్య వచ్చినా అండదండగా టిడిపి పార్టీ ఉంటదని జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్ అన్నారు. పెదకూరపాడు లోని వరప్రసాద్ కార్యాలయంలో నన్నే బచ్చే ఆధ్వర్యంలో ముస్లిమ్స్ 14 కుటుంబాలు జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ టిడిపిలో చేరినందుకు అభినందనలు తెలుపుతూ ఆహ్వాన పలికారు సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు భరోసాని టిడిపి ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పార్లమెంట్ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకుంటేనే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయి అన్నారు గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల సత్తా చంద్రబాబు నాయుడుకు ఒక్కడికే దక్కుతుందన్నారు. జి డి సి సి బ్యాంకు మాజీ డైరెక్టర్ వరప్రసా ద్ నాయకత్వాన్ని నమ్మి పార్టీలో జాయిన్ అయినా పటాన్ జిలాని, షేక్ మునీర్ అహ్మద్, షేక్ జిలాన్, షేక్ ఇస్మాయిల్ ,షేకర్షన్ షరీఫ్, పఠాన్ బుడ, పటాన్ అల్లాబక్ష, పటాన్ నబీక, షేక్ అహ్మద్ హుస్సేన్, షేక్ బాజీ, షేక్ మొహిద్దీన్ భాష, పఠాన్ ఉస్మాన్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం కొండ రామ్ గోపాల్ రావు పెదకూరపాడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు, కూలీలు మజ్జిగ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలి







పెదకూరపాడు, మేజర్‌న్యూస్

వేసవి కాలంలో వాహనదారులు ప్రయాణికులు మజ్జిగ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర ఆడిట్ డిపార్ట్మెంట్ ఉపసంచాలకులు కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని ఆర్ అండ్ బి రోడ్డు పక్కన జన చైతన్య సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పెదకూరపాడుకు వివిధ ప్రాంతాల నుండి పనులు నిమిత్తం వచ్చే వారికి మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వేసవికాలంలో దాహం తీర్చడంతోపాటు మజ్జిగ, నిమ్మరసం, ద్రాక్ష ,ఆరంజ్ వంటి సాఫ్ట్ డ్రింకులను కూడా జన చైతన్య సమితి నిర్వాహకులు పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. సిఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ మందడపు ఏసోబు మాట్లాడుతూ మండుతున్న ఎండలతో వేసవి తాపముతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వేడిని తగ్గించేందుకు మజ్జిగ పంపిణీ చేస్తున్న జన చైతన్య సమితి నిర్వాహకులు హర్షణీలని అన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు, కార్యదర్శి తుళ్లూరు సాంబశివరావు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, నిర్వాహకులు కొర్రపాటి వెంకటేశ్వర్లు,గుడిపూడి బ్రహ్మనాయుడు, దారా ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి జరగాలంటే బాబు రావాలి: జీవి







నూజెండ్ల, మేజర్‌న్యూస్

రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి జరగాలంటే బాబు తోనే సాధ్యమని వినుకొండ కూటమి అభ్యర్థి జీవి ఆంజనే యులు అన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచా రంలో భాగంగా శుక్రవారం మండలం లోని గాంధీ నగర్,తిమ్మాపురం,ముప్పరాజువారి పాలెం, కొత్త ఉప్పలపాడు గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు తో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను అధికారం లోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన అయిదేళ్ల వైకాపా పాలనలో ఈ ప్రాంతాని కి పూర్తిగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు,కట్టిన డ్రైన్లు తప్ప ఎక్కడా అభివృద్ధి జాడలు లేని వినుకొండ పట్టణం,పల్లెలే అందుకు నిదర్శమ న్నారు. ఆగిపోయిన వరికెపూడిశెల, జాడలేని వాటర్ గ్రిడ్ అయిదేళ్ల బొల్లా నిర్వ్యానికి సాక్ష్యాల న్నారు.తాను చేసిన అభివృద్ధిపై,గడిచిన అయి దేళ్లలో బొల్లా చేసిన అరాచకాలపై ఎల్లప్పుడూ చర్చ కు సిద్ధమన్నారు. ఎమ్మెల్యేగా తాను వినుకొండ అభివృద్ధి కోసం నిరంతరం చంద్రబాబు, లోకేష్ వద్ద పోరాడి సాధించుకుంటే,బొల్లా జగన్ వద్ద ఊడిగం చేస్తూ ప్రజల బాగోగులు గాలికి వదిలేసి భూకబ్జాలపై, ఇసుక,మద్యం, రేషన్ బియ్యం అక్రమాలపై పడ్డారని ఎద్దేవా చేశారు.మక్కెన మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యావంతుడైన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ ప్రాంతానికి మేలు చేయాలనే సంకల్పంతో ముందుకి వచ్చా రని,అదే తపనలో అధికార వైకాపాని వీడి తెలు గుదేశం తరపున మళ్లీ నరసరావుపేట ఎంపీ స్థానం బరిలో నిలిచిన ఆయన్ను గెలిపించుకో వాల్సిన బాధ్యత పల్నాడు ప్రాంత ప్రజలపై ఉంద న్నారు. పొరపాటున అనిల్ లాంటి వారికి ఓటు వేస్తే వెనకబడిన పల్నాడు అభివృద్ధి మాట అటుంచి ఈ ప్రాంతాన్ని బెట్టింగ్‌ల కు అడ్డాగా మార్చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకా ర్యక్రమంలో నియోజకవర్గస్థాయి తెలుగు దేశం పార్టీ నాయ కులు,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదకూరపాడులో వైసీపీకి వరుస షాకులు





పెదకూరపాడు, మేజర్‌న్యూస్
పెదకూరపాడు ముస్లిం కాలనీలో వరుస షాక్ లతో వైసిపి కకా వికలమవుతుంది. కీలక నేతలందరూ వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతుండటంతో ఆ పార్టీ అంతరమధనంలో పడిపోయింది.మొన్న బొల్లారం బజార్లో కీలక నేతలు, నిన్న ఉప ఎంపీపీ షేక్ చాంద్ బాషా, నేడు పంచాయతీ 7 వార్డు నెంబర్ షేక్ ఖాదర్ వలీ చేరికలతో ముస్లిం కాలనీ లో వైసిపి పని అయిపోయినట్లు అయింది. భాష్యం ప్రవీణ్ కు పెదకూరపాడు మండలంలో ఆరు వేలు పైచిలుకు మెజారిటీ అందించి పెదకూరపాడు సీటును కానుకగా ఇస్తామన్నారు.. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సోదరుడు నవీన్ సమక్షంలో పెతుకూరపాడు ఏడవ వార్డు మెంబర్ షేక్ ఖాదర్ వలి, రిటైర్డ్ ఆర్మీ షేక్ మస్తాన్ షరీఫ్, పటాన్ ఫిరోజ్, షేక్ బాజీలు వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు... రమేష్ వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.. మైనారిటీ నాయకుడు మలాట్ రఫీ, సినిమా హాల్ నజీర్, జానీ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే బోల్లా బ్రహ్మనాయుడుకి షాక్



ఆశావల్యాపురం, మేజర్‌న్యూస్
బొల్లా బ్రహ్మనాయుడు సంగ్రామం శావల్యపురం మండలంలోని వేల్పూరు గ్రామానికి చెందిన మండల ఎంపీపీ ముండ్లమురి అనీల్ తమ్ముడు మరదలు వైఎస్ఆర్సీపీ నుంచీ టీడీపి లోకి చేరిక వీరికి వినుకొండ నియోజకవర్గ టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి జీవి ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న రాజ్యం రావాలంటే హస్తం గుర్తుపై ఓటు వేయండి







పెదకూరపాడు, మేజర్‌న్యూస్
రాజన్న రాజ్యం రావాలంటే హస్తం గుర్తుపై ఓటు వే యాలని నియోజకవర్గ గ కాంగ్రెస్ అభ్యర్థి కమిటీ నాగే శ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా క్రో సూరు మండలంలో విస్తృత ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నాగేశ్వరరావు మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాజన్న రాజ్యం సాధ్యమని కొనియాడారు పిల్ల లందరికీ కర్ణాటక తెలంగాణ వలె ఆంధ్ర రాష్ట్రంలో కూ డా ఉచితబస్ సౌకర్యం కల్పిస్తు న్నామని తెలి యజే శారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజా రిటీతో ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పట్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణ సీఐగా బొప్పన బ్రహ్మయ్య బాధ్యతలు స్వీకరణ



మాచర్ల, మేజర్‌న్యూస్
మాచర్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బొప్పన బ్రహ్మయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఆయన ఇప్పటివరకు గుంటూరు సిసిఎస్ లో బాధ్యతలు నిర్వహించారు. ఇప్పటివరకు మా చర్ల పట్టణ సీఐగా పనిచేసిన పి.శరత్ బాబు బదిలీపై వెళ్లడంతో బ్రహ్మయను ఉన్నతాధికారులు మాచర్లకు బదిలీ చేశారు.ఈ మేరకు ఆయన శుక్రవారం బాధ్యత స్వీకరించారు. ఆయనకు మాచర్ల పట్టణ పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో వెనుకా డనని ఎన్నికల్లో అలజడులు సృష్టించే వారిని వారు ఎవరైనా ఉపేక్షిం చనన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపి అణచివేస్తామన్నారు.

## వైఎస్సార్సీపీలో చేరిన బలుసుపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్
పెదకూరపాడు మండలం బలుసుపాడు గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు 10కుటుంబాల వారు వైఎస్సార్సీపీలో చేరారు.పెదకూం పాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## టీడీపీ విజయం తథ్యం: జీవి ఆంజనేయులు





- వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు.
- టీడీపీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల ధీమా

వినుకొండ, మేజర్‌న్యూస్
నీతి, నిజాయితీకి మారుపేరుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు,ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ఓటర్లను కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు కలసి నుజెండ్ల మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు.ఈ సందర్భంగా శాసనాల మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యమని,ఓట్ల లెక్కింపు తరువాయేనని అన్నారు.గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందని, దీని ఫలితంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. ఇసుక, ఇటుక, మట్టి, మద్యం మాఫియాలు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసిపికి ఇవే చివరి ఎన్నికలని అన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా విధంగా నిత్యవసర వస్తువుల ధరలు, ఇసుక, ఉక్కు, సిమెంటు తదితర వస్తువుల రేట్లు ఆకాశాన్ని అంటాయని ఆందోళన వ్యక్తం చేశారు.తాను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబు కాలెండర్ రిలీజ్ చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికార అనంతరం ఏ ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకున్నారని విమర్శించారు.దేశంలో రాష్ట్ర రాజధాని లేని ప్రాంతం ఏదైనా ఉందంటే అది ఒక్క ఏపీ మాత్రమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో అవినీతి,బంధుప్రీతి,ప్రతిపక్షాలపై అక్రమ కేసులు నమోదు మినహా సాధించింది శూన్యమని విమర్శించారు.రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారని జూన్ 4 తర్వాత ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమని రాష్ట్ర టిడిపి పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ధీమా వ్యక్తం చేశారు.

# గెలిచేది..నిలిచేది వైఎస్సార్ సీపీ జెండానే!

రెంటచింతల, మేజర్‌న్యూస్: సంక్షేమ సుపరి పాలనకు ప్రజానీకం జైకొడుతోంది.. ఇచ్చిన మాట నెరవేర్చిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే మద్దతు పలుకు తోంది.. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను ప్రభంజనం కొనసా గనుంది.. మాచర్ల కోటపై వైఎస్సార్సీపీ జెండా సగర్వంగా ఎగర నుంది" పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో మూడు జెండాలు కలిసి పోటీ చేసినా గెలిచేది వైఎస్ స్సార్ సీపీ జెండానే అని తెలిపారు. రెంట చింతల లో శుక్రవారం ప్రచారం కార్యక్రమం నిర్వహిం చారు. తొ లుత గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

**ప్రచార పర్వంలో వైస్సార్సీపీ దూసుకుపోతోందన్నారు.**

రెంటచింతలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభకు జనం హెూరెత్తారు. ఎటు చూసినా జన ప్రభంజనం కనిపించిందన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ,భారీ ఫైన్ ఆపిల్ గజమాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిన్నెల్లి మాట్లాడుతూ చంద్రబాబు ఒంటరిగా గెలవలేక రెండు జెండాలను కలుపుకుని పోటీ చేస్తున్నారని, పల్లెల్లోని ప్రజలు బాబును నమ్మే పరిస్థితి లేదని, మాట ఇస్తే తప్పని మన జగనన్న మరలా ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్ర బాబు 600 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, మన జగనన్న ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చారని, అలాంటి





వ్యక్తిని మనం ఎప్పుడూ మరిచి పోకూడదన్నారు. నేడు ఊరు వాడా ఏకమై జగనన్నను ముఖ్యమంత్రిగా చేసు కునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పిన్నెల్లి ని, ఎంపీగా అనీల్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. పిన్నెల్లి ప్రసంగం ఆ పార్టీ శ్రేణుల్లో కదనోత్సాహాన్ని నింపింది. మీ వెన్నంటే ఉన్నా. అన్నివర్గాల ప్రజల స మస్యలను పార్టీలకు అతీతంగా పరిష్కరించా. త్వరలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిం చండి. అందరికీ అండగా నిలిచి గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానన్నారు. జగనన్న పాలనలో కుల, మత, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. ప్రజలకు మరింత మేలు జరగాలంటే వైఎ స్సార్సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందాలన్నా, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటో తేదీన ఇంటి గుమ్మంలోకి పింఛన్ రావాలన్నా వైఎస్ జగన్మోహన్రెడ్డిని మళ్లీ సీఎంగా గెలి పించుకోవాలన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చి ఎగ్గొట్టిన చంద్రబాబును నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్ని కల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్ భావించి 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. విద్య, వైద్యం వ్యవసాయ రంగాలతో పాటు మహిళా సాధికారితకు జగ నన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా సీఎం వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారని పేర్కొ న్నారు. జగనన్నను ధైర్యంగా ఎదుర్కొనలేక అబద్దపు హామీలతో కూటమి అభ్యర్థులు ప్రజల ముందుకు వస్తు న్నారని, వారి కుయుక్తులు, కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వలంటీర్ల ద్వారా పేదలకు ఎంతోమేలు జరుగుతుంటే చంద్రబాబు అనుచరుడుతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, వారు పింఛన్ పంపిణీ చేయకుండా ఉత్తర్వులు తీసుకువచ్చారని దుయ్యబట్టారు. వైఎస్సార్ సీపీ గాలి బలంగా వీస్తోందన్నారు. నిరంతరం పేదలకు అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్ సీపీకి త్వరలో జరిగే ఎన్నికలలో మరోసారి పట్టం కట్టాలన్నారు. ప్రతి కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు చేదోడు. వాదోడుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ గాలి వీస్తోందని, రాబోయే ఎన్నికలలో జగనన్న చెప్పినట్లుగా 175కు 175 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రెంటచింతల మండల అభివృద్ధి ప్రధానంగా నడిపించేందుకు ఎంపీగా అనిల్ ని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని వైఎస్ జగన్ చేసిన అభ్యర్థనకు ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించిందన్నారు. ఆయన వెంట ప్రచారంలో వారి వెంట వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి,మోర్తల ఉమామహేశ్వర రెడ్డి,,ఎంపీపీ సంపూర్ణమ్మ,మాజీ జడ్పీటీసీ నవులూరి భాస్కర్ రెడ్డి,పల్లెర్ల రాంబాబు,పల్లెర్ల కోటిరెడ్డి,పమ్మి సీతారామిరెడ్డి,మద్దిరాల కృష్ణారెడ్డి, పొట్ల ముత్తయ్య,పూజల రామయ్య,కొమ్మారెడ్డి మర్రెడ్డి,సతీష్ రెడ్డి,తుమ్మా ఇన్నారెడ్డి,అల్లం ప్రతాప్ రెడ్డి,ఆదూరి ఇన్నారెడ్డి,ఏరువ శౌరెడ్డి,పేర్ల ముత్తయ్య, ఏరువ ప్రతాప్ రెడ్డి,ఉమ్మారామాంజిరెడ్డి,ఇన్నయ్య, తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## జగన్ తోనే పేదల బతుకుల్లో వెలుగులు

పెదకూరపాడు,మేజర్‌న్యూస్: చంద్రబాబును నమ్ముకుంటే భవిష్యత్తు అంధకారమేనని, పేద వర్గాల జీవితాల్లో జగనన్న సంక్షేమ పథకాలే వెలుగులు నింపాయని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండలం తాళ్లచెరువు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభిమానులు భారీ ఎత్తున ట్రాక్టర్లు, ఆటోలతో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రచార వాహనంపై ప్రధాన వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. ఓటు విలువ అందరూ తెలుసుకోవాలన్నారు. మే 13న తప్పనిసరిగా ఓటు వేయాలని సూచించారు. ఎవరి పాలన బాగుందో కుటుంబసభ్యులతో కూర్చొని చర్చించి ఓటుపై నిర్ణయం తీసుకోవాలన్నారు. 2014లో గెలిచిన తర్వాత చంద్రబాబు అమలు చేసిన హామీలు, 2019లో సీఎం జగన్ అమలు



చేసిన హామీలపై బేరీజు వేసుకోవాలన్నారు. చంద్రబాబు 600 హామీలు ఇచ్చి గెలిచాక మర్చిపోతే.. సీఎం జగన్ మాత్రం కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపకుండా.. అందరినీ ఆదుకున్నారన్నారు. దళారీలు, వినీతి లేకుండా సంక్షేమ లబ్ది నేరుగా అకౌంట్లలోకి అందించిన ఘనత సీఎం జగన్ దే అన్నారు. ఎమ్మెల్యేగా తనకు,ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## అభివృద్ధి కావాలంటే వైసీపీ ని గెలిపించండి

వినుకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని కొండకింద ఉప్పరపాలెం గ్రామం లో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మానా యుడు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్ని కల ప్రచారం లో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ,ప్రజలను ఉద్దేశించి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నా,రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మరల వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు.వారితో పా టు మం డల,గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అచ్చంపేటలో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

పెదకూరపాడు,మేజర్‌న్యూస్: అచ్చంపేటలో వైసీపీ శ్రేణులు కదం తొక్కాయి. వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు చేపట్టిన రోడ్ షో, బైక్ ర్యాలీతో అచ్చంపేట జనసంద్రంగా మారింది. వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు కదనోత్సాహంతో కదలగా.. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి సాయిబాబా గుడి వరకు జరిగిన ర్యాలీ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. వైసీపీ అంటేనే పేదల పార్టీ అన్నారు. ఐదేళ్లలో ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు ఏం చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధి అంకె లతో సహా చెప్పగలనన్నారు. అచ్చంపేటలో రూ.2.45 కోట్లతో సాంఘిక సంక్షేమ పాఠశాల అభివృద్ధి చేశామన్నారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రూ.1.85 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రూ.2 కోట్లతో హైస్కూల్ అభివృద్ధి చేశామన్నారు. వాటితో పాటు అత్యాధునిక వైద్య సౌకర్యాలతో ఆస్పత్రి నిర్మిం చామన్నారు. ఇదంతా అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు మోసకారి అని.. స్థానిక పరిస్థితులు తెలియ కుండా బచ్చాగాళ్లు రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదివి అభాసు పాలయ్యారన్నారు. పిటిషన్ వేసి మరీ.. చంద్రబాబు పేదలకు సంక్షేమ పథకాలు అందకుండా చేశారని



మండిపడ్డారు. కానీ జగనన్న కోర్టుకు వెళ్లి పేదలకు మంచి జరిగేలా చేశారన్నారు. పేదవాళ్లకు మేలు చేస్తున్న జగనన్నకు అండగా నిలవాలని కోరుతున్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పేదల ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధి చూసి.. తనకు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పెదకూరపాడు నియోజకవర్గానికి తాగునీరు, సాగునీరు పుష్కలంగా అందించే బాధ్యత తీసుకుంటానన్నారు. పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నాగిరెడ్డిపాలెం చెరువుకు నీళ్లు తెచ్చి.. కెనాల్స్ ద్వారా అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు మండలాలకు నీళ్ల లోటు లేకుండా చేస్తానన్నారు. అచ్చంపేట పరిసర ప్రాంతంలో స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ తెచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. అచ్చంపేటలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు ఇస్తానన్నారు. బ్యాలెట్ లో 1 వ నంబరులో ఫ్యాన్ గుర్తుకు ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## లీలావతి ఇంటింటి ప్రచారం



వినుకొండ, మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రచారం లో భాగంగా పట్టణం లోని 22,23,24,26 వ వార్డులలో కూటమి అభ్యర్థి జీవి ఆంజయులు సతీమణి లీలావతి,మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు సతీమణి పద్మావతి ప్రచారం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ సూపర్ సెక్స్ పథకాలు వలన ఆడవారికి ఎంతో మేలు జరుగుతుం దనిఅన్నారు. అనంతరం సూపర్ సెక్స్ పథకాలు గురించి కరపత్రాలను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో నాయకు లు,కార్యకర్తలు,అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

## భాష్యం విజయం లాంచనమే... దృష్టి అంత మెజార్టీ కోసమే

పెదకూరపాడు, మేజర్‌న్యూస్ పెదకూరపాడు నియోజ కవర్గంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన భాష్యం ప్రవీణ్ విజయానికి అత్యంత సమీపంలో ఉన్నారని శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి భాష్యం గెలుపు లాంచనమేనని అయితే అత్యధిక మెజార్టీ కోసమే దృష్టి అంతానంటూ టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు బహిరంగం గానే చెబుతున్న మాట.. మండుటెండల్లో సైతం భా ష్యం ప్రవీణ్ కు బ్రహ్మరథం పడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెదకూరపాడు నియోజకవర్గంలోని పెద్దకూరపాడు అచ్చంపేట క్రోసూ రు మండలాలలోని పలు గ్రామాలలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థి బరిలో నిలిచిన భాష్యం ప్రవీణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## పసుపుమయమైన అచ్చంపేట గ్రామాలు

పెదకూరపాడు,మేజర్‌న్యూస్: అచ్చంపేట మండలంలో వేల్పూరు గ్రామంలో ఎన్నడూ లేని విధంగా పసుపు జెండా రెపరెపలాడుతుంది ముఖ్యంగా గత రెండు మూడు నెలలలో వైసీపీ పార్టీకి బలంగా ఉన్న గ్రామాలలో సైతం టిడిపి జెండా పాతింది భాష్యం ప్రవీ ణ్ తనదైన రాజకీయ వ్యూహాలతో దూసుకెళుతున్నారు గతంలో ప్రచారానికి అడు గు పెట్టాలంటే భయపడి గ్రామాల్లో సైతం టిడిపి బలంగా పొందుకోవటం తెలుగు తమ్ములలో ఆత్మస్థైర్యం పెరిగిందని చెప్పవచ్చు ఎన్నికల ప్రచార లో భాగంగా అచ్చంపేట మండలంలో వేల్పూర్ గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం భాష్యం ప్రవీణ్ నిర్వహించారు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రవీణ్ కి ఘన స్వా గతం పలికారు మండలంలోని గ్రామా లలో అన్ని రంగాల లో అభివృద్ధి పరస్థానని సాగు తాగునీ రు అందించడానికి కృషి చేస్తానని గ్రామాలలో సిసి రోడ్స్ త్రాగునీరు స్మశానా నికి దారి వేస్తామని ఆయన హామీ ఇచ్చారు టిడిపి అధికా



రంలోకి రాగానే గ్రామంలో సంక్షేమ పథకాలు అందించడం లేదని తెలిపారు కచ్చితంగా అధికారం రాగానే ప్రతి ఒక్కరికి కులమత అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు అంతేకాకుండా యువతికి ఉపాధి కల్పనకు కృషి చేస్తాను పొలాలకు గ్రావెల్ రోడ్లు వేస్తాము ముఖ్యంగా ఆడవాళ్ళ ఆత్మ అభిమానం కాపాడటమే మరుగుదొడ్లు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానుల పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# మాలల ద్రోహి వైఎస్ జగన్

## – టిడిపి మాల సామాజికవర్గ నేతల ధ్వజం



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: చంద్రబాబు పసుపు కుంకుమ పథకం ఇస్తే జగన్ మోహన్ రెడ్డి పాలనలో మాలల ఆడపడుచుల పసుపు కుంకుమ చెరిపేశారని మాలమహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గొట్టెం రత్నకుమారి విమర్శించారు.సోమవారం సత్తెనపల్లి పట్టణంలోని ప్రజా వేదికలో జరిగిన విలేఖరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్, టిడిపి పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం, టిడిపి సత్తెనపల్లి మండల కార్యదర్శి ఏకుల రాజశేఖర్, మాలమహానాడు పల్నాడు జిల్లా యూత్ అధ్యక్షులు మెరుగుమల్లి రాజులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మాలలకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఏళ్ళకే ఫించన్,ఉచిత బస్ ప్రయాణం, చంద్రన్న భీమా ద్వారా మృతులకు 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇస్తారని, పెళ్లి కానుక పథకం ద్వారా పేద మహిళలకు లక్ష రూపాయలు, తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఏడాదికి 15 వేలు,ప్రతీ మహిళకు నెలకు 1500 రూపాయల వంటి మరెన్నో సంక్షేమ పథకాలు అమలులోకి వస్తాయన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాలు అందకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని మాలలు టిడిపి కూటమిని గెలిపించుకుని అంబేడ్కర్ స్ఫూర్తితో అభివృద్ధి పథంలో నడవాలని పిలుపునిచ్చారు.ప్రపంచ మేధావి డా బి ఆర్ అంబేడ్కర్ వారసులైన మాలలు మేధావులుగా ఆలోచించాలని దగా చేసిన వైసిపిని చిత్తుగా ఓడించి సత్తా చాటాలని,సత్తెనపల్లిలో కన్నాను గెలిపించి మాలలు అంబటి రాంబాబుకు, వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

# పోలింగ్ బూత్‌లోసీసీ కెమెరాలు ఏర్పాటు: ఎస్సై



పెదకూరపాడు మేజర్‌న్యూస్: మే 13 వ తారీఖున జరగబోయే జనరల్ ఎలక్షన్‌లో భాగంగా పల్నాను జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం పెద కూరపాడు మండలంలో అన్ని గ్రామా ల్లోని ప్రతి యొక్క గ్రామ పోలింగ్ బూత్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందనీ శుక్రవారం ఎస్సై వెంకట్రావు పేర్కొన్నారు. కావున అక్కడ ఎవరైనా సరే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన లేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును. సీసీ కెమెరాలలో ప్రతి బూతులోనూ రికార్డు అవుతాయనీ తెలియజేస్తున్నా కావున వాటిని పరిశీలించి అందుకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అన్ని పార్టీల వారికి బైండోవర్ చేయడం జరిగింది కావున ఎవ్వరు అటువంటి చర్యలకు పాల్పడకుండా శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకొని పెదకూరపాడు మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగటానికి సహకరించవలసిందిగా కోరడమైనదన్నారు. అదేవిధంగా ఎలక్షన్ సమయంలోఎటువంటి గొడవలు జరగకుండా పెద్ద ఎత్తున కేంద్ర సాయుధ బలగాలు మరియు కర్ణాటక పోలీస్ వారు పెదకూరపాడు మండలంకు రావటం జరిగిందన్నారు. ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు ఏర్పడినట్లయితే అక్కడ ఈ సాయిధబలగాలను రంగంలోకి దించడం జరుగుతుంది.

కావున ఎవ్వరు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడవద్దని తెలియపరచడమైనదనీ పేర్కొన్నారు.

# 10 కుటుంబాల వారు వైఎస్సార్సీపీలో చేరిక



పెదకూరపాడు మేజర్‌న్యూస్: అమరావతి మండలం ధణికోట గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు 10 కుటుంబాల వారు వైఎస్సార్సీపీలో చేరారు. పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు నంబూరు శంకరరావు స్వయంగా కందువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# కూటమి విజయం వినుకొండతోనే మొదలు:జీవీ





వినుకొండ మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కూటమి విజయం వినుకొండ తోనే మొదలు కాబోతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులుఅన్నారు.కనీసం 40వేలకు మెజార్టీ తగ్గకుండా ఈసారి భారీ ఆధిక్యంతో గెలవబోతున్నామన్నారు.మిగిలి ఉన్న కొద్దిగంటల్లో ఈ ఆధిక్యం మరింత పెంచుకో వడం పైనే దృష్టి పెట్టామన్నారు. పోలింగ్‌కు సమయం దగ్గర పడిన తరుణంలో వినుకొండ వైసీపీ నుంచి తెలుగుదేశంలోకి చేరికలు జోరుగా సాగుతుండడమే అందుకు నిదర్శనమన్నారు. శు క్రవారం శావల్యాపురం మండలం వేల్పూరు, బొల్లాపల్లి మండలం నెహ్రూనగర్ తండా, సరికొండపాలెం తండాకి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు స్వగ్రామం వేల్పూరు నుంచి శావల్యాపురం ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ సోదరుడు,మరదలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరారు.ముండ్లమూరి నాగలక్ష్మి గ్రామ వాలంటీర్‌గా ఉన్నారు. వారందరికీ వినుకొండలోని పార్టీ కార్యాలయంలో కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

మరో కార్యక్రమంలో నెహ్రూనగర్ తండా, సరికొండ పాలెం తండాకి చెందిన వైసీపీ నాయకులు జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి సమక్షంలో తెలుగుదేశంలోకి చేరారు.వారందరికీ కోటి అభ్యర్థి జీవి ఆంజనేయులు సతీమణి లీలావతి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నెహ్రూనగర్ తండా నుంచి 6 కుటుంబాలు, సరికొండపాలెం తండా నుంచి 6 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరాయి.ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ ఆంజనేయులు వచ్చే అయిదేళ్లు వినుకొండ ప్రజల నమ్మకం నిలబట్టు కోవడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకు అండ టిడిపితోనే సాధ్యం

## ఆర్యవైశ్యుల ర్యాలీలో పాల్గొన్న అరవిందుడు





నరసరావుపేట మేజర్ న్యూస్: ఆర్యవైశ్యుల వ్యాపారుల శాపంలా మారిన వైయస్సార్ పార్టీని తరిమి కొట్టేందుకు ఎన్డీఏ కూటమి నరసరా వుపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద బాబు అన్నారు నరసరావుపేట పట్టణంలోని శివుని బొమ్మ నుండి ఆర్యవైశ్యులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. చంద్రబాబు పాలన వ్యాపారులకు స్వర్గధామంలా ఉంటే..జగన్‌రెడ్డి వ్యాపారుల్ని రోడ్డున పడేశా డన్నారు.పన్నుల పేరుతో వేధింపులు, చెత్త పన్ను వేసిన దుర్మార్గ పాలనను తుద ముట్టించాల్సిన సమయం వచ్చిందన్నారు. దశాబ్దాల రాష్ట్ర చరిత్రలో జగన్‌రెడ్డి లాంటి దుర్మార్గ ముఖ్య మంత్రిని ఎన్నడూ ఎక్కడా చూడలేదన్నారు. వేధింపులు, దాడులు, దుర్మార్గాలకు పాల్పడిన జగన్ రెడ్డి అరాచకాన్ని,గోపిరెడ్డి అకృత్యాలను ఓటు అనే ఆయుధంతో వధించాల్సిన సమయం వచ్చిందని చదలవాడ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కపిలవాయి విజయ్ కుమార్, నాగసరపు సుబ్బరాయ గుప్తా, మీరవాలి, పట్టణ ప్రముఖ వైద్యులు,ఆర్యవైశ్య సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమితంగా అరవిందబాబు సమక్షంలో చేరికలు





బినరసరావుపేట మేజర్ న్యూస్: అరవింద్ బాబు సమక్షంలో పెద్ద రెడ్డిపాలెం వైసిపి నాయకులు టిడిపిలో చేరారు. అరవింద బాబు నాయకత్వంలోనే రాష్ట్ర అభివృద్ధి,నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పాలన సాకారమవుతుందంటూ అధికార పార్టీ నాయకులు,కార్యకర్తలు సైతం జై కొడుతున్నారు.నరసరావుపేట మండలం పెద్దరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులతో కలిసి చదలవాడ అరవింద బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.అందరికీ చదలవాడ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.జగన్ రెడ్డిని నమ్మి ఓట్లు వేయడమే కాకుండా జెండాలు భుజానికెత్తుకుని తిరిగి దగాపడ్డామని ధ్వజమెత్తారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే గోపిరెడ్డి సర్వ నాశనం చేశాడని అంతేకాక,అభివృద్ధి లేదు,సంక్షేమం లేదు. పేదల పై భారాలు,పన్నుల బాదుడు తప్ప చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో మాత్రమే పేదలకు మేలు జరుగుతుందనే నమ్మకంతోనే తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇండ్లమూరి రామారావు, సంఘం డైరీ మాజీ డైరెక్టర్ మక్కన ఆంజనేయులు,కపిలవాయి విజయ్ కుమార్,బండారుపల్లి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తాం

**– కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ**



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అని, కూటమి ప్రభుత్వం రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని మాజీ మంత్రి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్ నగర్ కన్నా కార్యాలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో ను మంటల్లో వేసి దగ్ధం చేశారు. అనంతరం కన్నా మాట్లాడుతూ...దేశంలో ఇప్పటి వరకూ బిజేపీ రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రమూ లాండ్ టైట్లింగ్ యాక్ట్ అమలు చేయలేదని, మరి ఆ చట్టం చేయడానికి జగన్ రెడ్డి ఎందుకు తొందరపడ్డాడు? అని ప్రశ్నించారు. ప్రజల భూములు కబ్జా చేసేందేకే జగన్ రెడ్డి ప్రభుత్వం లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చిందని మండిపడ్డారు. రాష్ట్రంలో లాండ్ టైట్లింగ్ చట్టం 2023 అక్టోబరు 31 నుంచే అమలులోకి వచ్చినట్టు వైకాపా ప్రభుత్వం జీవో నెం 512 ను తెచ్చింది. ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్ పర్సన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తుర్వులిచ్చారు. ఈ భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటా నాటకాలాడుతున్నారు. దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడే చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలి?అని కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు.లాండ్, శాండ్, వైన్, మైన్, గంజా, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ.8లక్షల కోట్లు స్వాహా చేశారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నాయని, కోర్టుల రక్షణను తొలగించడానికే రెవిన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాల్ని కట్టబెడుతూ లాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చారని దుయ్యబట్టారు.ఈ చట్టంలోని సెక్షన్-5లో టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టిఆర్వో) నియామకం గురించి ఉంది. “ఏ వ్యక్తినైనా, వ్యక్తులనైనా టీ ఆర్వోగా నియమించవచ్చని అందులో ఉంది. టిఆర్వోలుగా జగన్ ముఠా వాళ్లకి నచ్చిన వాళ్ళను నియమిస్తారు. ల్యాండ్ టైటిల్ రిజిస్టర్లో అసలు యజమానుల పేర్లకు బదులు వైకాపా వారు చెప్పినపేర్లు రాయించుకొని భూ కబ్జాలకు పాల్పడుతారు. ఏదైనా ఆస్తి తమదేనంటూ ఎవరైనా తప్పుడు క్లెయిమ్ దాఖలు చేస్తే ఆ ఆస్తి వివాదంలో వున్నట్టు “డిస్ప్యూట్ రిజిస్టర్”లో టిఆర్వో నమోదు చేస్తారు. దీనిపై నిజమైన యజమాని సివిల్ కోర్టులకు వెళ్ళేందుకు అవకాశం లేకుండా ఈ చట్టం నిరోదిస్తుంది. ఇలా అనేక ప్రమాదకర సెక్షన్లు ఈ చట్టంలో చేర్చారు. దీని ద్వారా లక్షలాది ఎకరాలు కబ్బా చేయడానికి లేదా కారు చౌకగా కొట్టెయ్యడానికీ ఆగమేగాల మీద ఈ భూభక్ష చట్టం చేశారని చెప్పారు.మన ఆస్తులకు మనం యజమానులుగా ఉండాలంటే వైకాపా ప్రభుత్వాన్ని, జగన్ ను ఓడించాలన్నారు. మన భూములకు రక్షణ ఉండాలంటే తెలుగు దేశం పార్టీకి ఓటు వేసి, చంద్రన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాలని,సైకిల్, గ్లాస్, కమలం గుర్తుల జటన్ నొక్కి కూటమి అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## ఎన్నికల వేల ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు: సీఐ



వినుకొండ మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాలు పడినా కఠిన చర్యలు ఉంటాయని పట్టణ సీఐ ఎస్ సాంబశివరావు అన్నారు. శని, ఆది వారాలు, సోమవారం పోలింగ్ రోజు ఎటువంటి ఘర్షణలు కు తలపడిన దౌర్జన్యాలకు దిగిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాల ప్రజలకు సూచిస్తూ పలు హెచ్చరికలు చేశారు.ఈనెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ సాంబశివరావు ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ సిబ్బందితో కలిసి వినుకొండ మండలంలోని కోటప్ప నగర్ నుండి గోకనకొండ వరకు సమస్యాత్మక గ్రామాలుగా ఉన్న ఆయా గ్రామాలలో గ్రూప్ మీటింగులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా ఆయా గ్రామాల పెద్దలు సహకరించాలని ఎటువంటి అనుమానాలు వచ్చిన వెంటనే పోలీసుల దృష్టికి తేవాలన్నారు. అలాగే పోలింగ్ రోజు ఎటువంటి వివాదాలకు దిగకుండా తమ ఓటు హక్కు వినియోగించుకొని వెంటనే ఇళ్లకు తిరిగి వెల్లాలని ఆయా గ్రామాల ప్రజలకు సిఐ సాంబశివరావు సూచనలతో పాటు హెచ్చరిక జారీచేశారు.

# మైనార్టీలకు మేలు జరగాలంటే టిడిపి రావాలి

**పేట ఎమ్మెల్యేగా అరవింద బాబు తథ్యం**



నరసరావుపేట మేజర్‌న్యూస్: ఐదేళ్ల పాలనలో మైనార్టీలకు జగన్ రెడ్డి చేసిందేమీ లేదంటూ ముస్తాక్ అహ్మద్ అన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ముస్లిం మైనార్టీలకు చేసిన మేలేమీ లేకపోగా, ఎవరూ చేయనంతటి దగా చేశాడంటూ ముస్లిం మైనార్టీ నేత ముస్తాక్ అహ్మద్ ధ్వజమెత్తారు.నరసరావుపేట పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబును ముస్లిం నాయకులు,కార్యకర్తలు కలిసి మద్దతు తెలిపారు. ముస్తాక్ అహ్మద్ మాట్లా డుతూ మరో రెండు రోజుల్లో ఎన్నికలు జరగబో తున్నాయి. చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్య మని రాష్ట్రంలోని మైనార్టీ వర్గమంతా నమ్ము తోందన్నారు. చంద్రబాబు హయాంలో మైనార్టీలకు సంక్షేమ పథకాలు, రక్షణ కల్పించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మైనార్టీలకు సంక్షేమం లేదు. అభివృద్ధి లేదు. రక్షణ అంతకంటే లేద న్నారు. చంద్రబాబు రంజాన్ తోఫా, దుల్హన్,విదేశీ విద్య లాంటి ఎన్నో పథకాలు అందించారు. కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీ, కడపలో హజ్ హౌస్ నిర్మించారు. మసీదుల మరమ్మతులకు నిధులిచ్చారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇవన్నీ రద్దు చేసి మైనార్టీ వర్గానికి దగా చేశాడని మండిపడ్డారు.నవరత్నాల పేరుతో మాయమాటలు చెప్పడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు.పైగా మైనార్టీలకు చెందిన రూ.6వేల కోట్లు దారి మళ్లించాడన్నారు.ఇలాంటి జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్రంలోని మైనార్టీలంతా ఏకమై ఎదురు చూస్తున్నారని తెలిపారు. చంద్రబాబు వస్తే మైనార్టీల రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ జగన్ రెడ్డి పిచ్చి డ్రామా మొదలు పెట్టాడన్నారు. నిజానికి ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వాలని తొలిసారిగా ప్రతిపాదించిందే చంద్రబాబు అనే విషయాన్ని గుర్తు చేశారు. చట్టబద్దత లేకుండా రిజర్వేషన్ కల్పించి రాజశేఖర్ రెడ్డి చేతులు దులుపుకున్నారు. దానికి చట్టబద్ధత లేకపోవడంతో తీసివేయాలని ఆర్.కృష్ణయ్యతో పిటిషన్ వేయించిన మైనార్టీల ద్రోహి జగన్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. రిజర్వేషన్లను కాపాడేందుకు కమిటీ వేసి, న్యాయవాదుల్ని పెట్టి సుప్రీంకోర్టులో పోరాడి కాపాడిన నాయకుడు చంద్రబాబు మాత్రమేన న్నారు. అలాంటి వాటి పై కూడా జగన్ రెడ్డి కుట్ర చేయడానికి సిగ్గుపడాలన్నారు. బీజేపీతో కలిసి వెళ్లడాన్ని ప్రశ్నిస్తున్న జగన్‌రెడ్డి ఐదేళ్లలో ముస్లిం లకు ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. ముస్లిం మైనార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయ త్నిస్తున్న జగన్‌రెడ్డికి తగిన బుద్ధి చెబుతామన్నారు. 2018లో దాచేపల్లిలో ఒక మైనార్టీ బాలిక పై అత్యాచారం జరిగితే వారి కుటుంబాన్ని ఆదుకున్న నాయకుడు చంద్రబాబు మాత్రమే.అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని శిక్షిస్తానని చెప్పడంతో భయపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.అదీ మైనార్టీల పై చిత్తశుద్ధి అంటే అన్నారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కర్నూలులో అబ్దుల్ సలాం కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. వైసీపీ నేతల వేధింపులతో మిస్బా ఆత్మహత్య చేసుకుంది. ఇలాంటి వందలాది ఘటనలు జరిగితే జగన్ రెడ్డి ఏనాడైనా స్పందించారా అని ప్రశ్నించారు. నరసరావుపేటలో షేక్ ఇబ్రహీం అనే 72 ఏళ్ల వ్యక్తిని అధికార పార్టీ నాయకులు కత్తులతో పొడిచి చంపేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు.వైసీపీతో ఉంటే హంతకుల వైపు ఉన్నట్లేనన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్ర కాబోతున్నారు. రాష్ట్రంలోని మైనార్టీలంతా ప్రశాంతంగా జీవించే రోజులు వస్తాయని ముస్తాక్ అహ్మద్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నన్ షరీఫ్,మీరవాలి,మదిన రసూల్,మాబు,కాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

## బొల్లాపల్లి మండల పేద ప్రజల ఆకలి తీర్చడానికి నడుం బిగించి ఎస్ వీ చారిటీ



వినుకొండ మేజర్‌న్యూస్: ఎంతో మంది అభాగ్యులు,పేదల ఆకలి తీరుస్తున్న బొల్లాపల్లిలోని ఎస్వీ మొబైల్ క్యాంటిన్ ప్రజల ప్రశంసలు అందుకుంతున్నారు.బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం గ్రామానికి చెందిన లిపోక వెంకట్రావు ఎస్వి చారిటీ స్థాపించి ఛారిటీ ద్వారా తన సొంత మండలము అయిన బొల్లాపల్లి మండలంలో గత ఏడాది నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.బొల్లాపల్లి మండల కార్యలయం వద్ద ప్రారంభించిన నిత్య అన్నదాన కార్యక్రమంలో బాగంగా నేడు 125వ రోజున తన చెల్లి నేరెళ్ళ అక్షయ సౌమిక పుట్టిన రోజు సందర్భంగా ఎస్వి ఛారిటీ ఆధ్వర్యంలో నిత్యా అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానం చేసిన అక్షయ తల్లితండ్రులు నేరెళ్ళ సౌమ్య, శేఖర్ లను పలువురు కొనియాడారు. ఈసందర్భంగా పోక వెంకట్రావు మాట్లాడుతు ఈరోజు ఎస్వి ఛారిటీ ద్వారా బొల్లాపల్లి మండల పేద ప్రజల ఆకలి తీర్చిన తన చెల్లి నేరెళ్ళ అక్షయ సౌమిక కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగె కుల మత ప్రాంత పార్టీలకు అతీతంగా పేదవాడి ఆకలి తీర్చడం కోసం నేను చేస్తున్న ఈ ప్రయత్నానికి నా మిత్రులు శ్రేయోభిలాషులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఇదేవిధంగా ఇకముందు కూడా ఈ అన్నదానం,విద్యాదానం ,రక్తదానం కార్యక్రమాలు నిర్విఘ్నంగా నడుస్తాయని వెంకట్రావు తెలిపారు.

# సత్తెనపల్లిలో ఓటర్ల గోల గోల

సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: “ మా ఇంట్లో నలుగురు ఉన్నారు.ఓటుకు రూ.2,500 చొప్పున 10 వేలు రావాలి.కానీ మీ వాళ్ళు మాకు డబ్బులు ఇవ్వలేదు” అంటూ రాజకీయ నేతలను వారి ఇళ్లకే వెళ్లి నిలదిస్తున్న పరిస్థితి సత్తెనపల్లిలో కనిపించింది. ఎన్నికలకు కేవలం మరో రెండు రోజులే ఉండటంతో ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ అనుచరులను రంగంలోకి దించారు.వార్డులలో యథేచ్చగా డబ్బులు పంపిణీ చేస్తున్నారు.దీంతో స్థానికంగా సందడి నెలకొంది. డబ్బులు అందిన వారు సంతోషంగా ఉంటే డబ్బులు రానివారు ఆయా పార్టీల నేతలను నిలదీస్తున్నారు. కొందరు మా ఇంటికి ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తున్నారు. ప్రతి వార్డులో దాదాపుగా 70 శాతం మంది ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ఎవరైతే తమ

**పంపకాలు షురూ చేసిన అభ్యర్థులు**
**పట్టించుకోని పోలీసులు,ఎలక్షన్ అధికారులు**

పార్టీకి ఓటు వెయ్యరని నిర్ధారణ ఉందో వారికి డబ్బులు ఇవ్వడం లేదు.స్థానిక పార్టీ నేతలతో పాటు పోటీ చేసే అభ్యర్థి సొంత మనిషిని పరిశీలకుడిగా నియమించి డబ్బు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా.. లేదా? అనే రిపోర్ట్ తెచ్చుకుంటున్నారు. ఎన్నికల సంఘం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా స్థానిక పోలీసులు, అధికారులు ఓట్ల కొనుగోలు ప్రక్రియను ఏ మాత్రం పట్టించుకోవటం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

# యరపతినేనికి అండ..గురజాల కొండ

-జోరుగా హుషారుగా యరపతినేని ప్రచారంలో దూకుడు
- గెలుపు దిశగా వ్యూహం రూపకల్పన జననీరాజనాలు





దాచేపల్లి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లాలో తెలుగుదేశం పార్టీ యరపతిని పెంచే గురజాల నియోజకవర్గం అభ్యర్థి య రపతినేని శ్రీనివాస రావు శ్రీనివాసరావు గురజాలలో ఎన్నికల ప్రచారం దూసుకుపోతున్నారు. ఆయన ప్రచా రాన్ని చూసి వర్గాలు తడబడుతున్నాయి. యరపతినేని గెలుపు ఇక నల్లేరుపై నడకే అన్నట్లు సాగుతోంది. గురజాల నియోజకవర్గంలో ఉన్న అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని ఆయన ప్రచారం చేస్తూ అందరికన్నా ముందు వరుసలో ఉన్నారు. కొంతమంది తెదేపా నాయకులు పార్టీలు వదిలి వైకాపాలో చేరిన మరో బలమైన వర్గాన్ని ఆయన తయారు చేసుకోగలి గారు. తాను గెలవడమే కాకుండా ప్రక్కన ఉన్న మాచర్ల, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో కూడా తెదేపా అభ్యర్థులను గెలిపించాలని ఆయన అనుచరులు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. గురజాల నియోజకవర్గంలో ఆయన నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం పండుగ వాతావరణం ఎలా కొనసాగుతోంది. ఇప్పటికే రెండు దఫాలుగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను చుట్టేసిన యరపతినేని మరో రెండు రోజులు ఎన్నికల ప్రచారానికి గడువు ఉండడంతో మంచి దూకుడు మీద ప్రచారం సాగిస్తున్నారు. అన్ని వర్గాలను కలుపుకుపోతున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లో కి తీసుకువెళ్లేందుకు ప్రత్యేక టీంను ఆయన ఏర్పాటు చేసుకోవడంలో సఫలీకృతు లయ్యారు. భార్య,ఇద్దరు కుమారులు, బంధుమిత్ర గణం సహకారంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచారంలో ఆయనకు ఉన్న అన్ని వనరులను సద్విని యోగం చేసుకోవడంలో ముందున్నారు. ఇప్పటివరకు ఆయనకు వ్యతిరేకంగా ఉన్న వర్గాన్ని కూడా తనకు అనుకూలంగా మార్చుకోవడంలో యరపతినేని విజయం సాధించారనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. గురజాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అనేకమందిని పేరు పేరునా పిలవగలిగే నేర్పరిగా యరపతినేనికి మంచి గుర్తింపు ఉంది. గ్రామాల్లో స్థానిక ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసు కుంటూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కార్యకర్తలకు కూడా ఎప్పుడు ఆయన అందుబాటులో ఉంటారనే నమ్మకం బలంగా ఉంది. ఒక విధంగా చెప్పాలంటే ఆయన ఊ అంటే ప్రాణం ఇచ్చే కార్యకర్తలు కూడా ఉన్నారనటం లో ఎలాంటి అతిశయోక్తి లేదు.



గ్రామ దేవతలను దర్శించు కుంటూ ఆయన. ముందుకు సాగుతున్నారు. ఈనెల 13న జరగబోయే. ఎన్నికల్లో ఓట్ల వరద పారాలని ఆయన అభిమా నులు, బంధుమిత్ర గణం పెద్ద ఎత్తున ప్రచారం సాగిస్తున్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. తెదేపా అధిష్టాన వర్గం అంటే ఇది పార్టీ కార్యకర్తల్లో పెద్ద ఎత్తున అభిమానంతో పాటు, ఆనందం కూడా అర్థమవుతుంది గురజాల నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన - బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని ఈ సందర్భంగా మాట్లాడుతూ2019లో జగన్మోహన్ రెడ్డి ఒక ఓటు ఒక్క అవకాశం అంటూ మోసపూరిత అబద్ధపు హామీలతో గద్దెనెక్కాడని అన్నారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా సంక్షేమం పేరుతో పేద బడుగు బలహీన వర్గాలకు నామమాత్రంగా డబ్బు ఆశ చూపించి వాళ్ళని మోసం చేశాడు అని అన్నారు. నిత్యవసర సరుకులు, కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు ప్రతి వస్తువుపై జేటాక్స్ విధించి మామూలు వసూలు చేస్తున్నాడు అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఇంతటి ఎండలో కూడా లెక్కచేయకుండా మీ కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం మరియు భావితరాల భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో 13వ తారీకు బ్యాలెట్ బాక్స్ (ఈవీఎం) సంఖ్య 3 సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**జోరు పెంచిన యరపతినేని**

చేపడుతున్న ఎన్నికల ప్రచారం అదే హోరు అదే జోరు అన్నట్లు సాగుతుంది ఏ గ్రామం చూసినా జన నిరంజనాలు తెలపటంతో టిడిపిలో విజయ సంకే తాలకు కనిపిస్తున్నాయి. వైసీపీని వీడి మండల నియో జకవర్గ స్థాయి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకోవ డానికి ఎటువంటి సందే హాలు లేకుండా యరపతి నేనికి మద్దతు తెలుపటం గురజాల గడ్డిమీద టిడిపి జెండా ఎగరవేయడంకి ప్రతి ఒక్కరు సంసిద్ధులై ఉన్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో అందరూ అభివృద్ధి చెందా లన్నా ఆరోగ్యవంతులుగా ఉండా లన్న ప్రతి ఒక్కరికి అందిం చవలసి నవి విద్యా వైద్య మేనని అటు వంటివి పథ కాల అమలు చేయాలంటే ఒక టీడీపీ ప్రభుత్వంకే సాధ్యమవుతుంది. టిడిపి మేనిఫెస్టోలో అందరికీ అందే విధంగా అన్ని పథకాలు పొందుపరచటం అన్ని వర్గాల ప్రజల్లో ఆనందం వ్యక్తం చేస్తున్నారు,

**అభివృద్ధి చెందాలంటే..**

ప్రస్తుతం రాష్ట్రం. అప్పుల ఊబిలో కూరుకు పోయింది. దాని నుండి బయట పడాలంటే మన రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావటమే సరైన మార్గం. అప్పుల రాష్ట్రం నుండి అభివృద్ధి రాష్ట్రంగా ముందుకు చాగాలంటే పరిశ్రమలు ఎంతో అవసరం. ఈ విషయాన్ని కూడా ప్రజలకు తెలియ చెప్పడంలో యరపతినేని. అంద రికంటే ముందు వరుసలో ఉన్నారు. యువతకి ఉపాధి, మెరుగైన. విద్యా వైద్య విధా నాన్ని అమలు చేయాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యమని. ఆపార్టీ నేతలు గ్రామ గ్రామాన ప్రచారం చేస్తున్నారు. తెదేపా మేనిఫెస్టోని ఓటర్ల వద్దకు తీసుకు వెళ్లడంలో ఆ పార్టీ నేతలు విజయం సాధించారనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం- జనసేన - బిజెపి పార్టీ నాయకులు, కార్య కర్తలు మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేస్తాం: చంద్రబాబు



మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం లో శుక్రవారం జరిగిన ప్రజా గళం సభలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువకులు, మహిళలు భారీ సంఖ్య లో హాజరయ్యారు. మధ్యాహ్నం నుంచి ఎండను సైతం లెక్కచేయకుండా యువకులు, బైక్ ర్యాలీ నిర్వహించారు. కొన్ని గంటలపాటు తమ నాయకులు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, పల్నాడు జిల్లా ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి నీ చూసేందుకు వారి సందేశాన్ని వినేందుకు ప్రజలు చాలా ఆసక్తిగా పల్లెల నుండి పట్టణానికి చేరుకున్నారు. కానీ వాతావరణ ప్రతికూల పరిస్థితుల వలన చంద్రబాబు నాయుడు మాచర్ల సభకు హాజరవ్వలేకపోయారు. కానీ ఆయన మాచర్ల రాలేకపోయినా వీడియో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా ప్రజలకు తన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా మాచర్ల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని, మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తానని, వరిక పూడిసెల ప్రాజెక్టుని పూర్తి చేస్తానని, ముస్లింల రిజర్వేషన్ ‌కు ఎలాంటి భంగం వాటిల్లదని, మాచర్ల నియోజకవర్గ ప్రజలను హింసించిన ఎమ్మెల్యే బ్రదర్స్ కు తగిన బుద్ధి చెప్తామని ఆయన అన్నారు. ప్రజలందరూ టిడిపికి ఓటు వేసి జూలకంటి బ్రహ్మానందరెడ్డిని అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల వలన చంద్రబాబు నాయుడు రాలేకపోయినా ఆయన సందేశాన్ని విని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జయహో చంద్రబాబు, జయహో బ్రహ్మారెడ్డి నినాదా లతో మాచర్ల పట్టణం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

